




# రాయల్ జర్నలిజం

RNI : APBIL/2023/86665

ద్విభాషా దినపత్రిక


ROYAL JOURNALISM

గుంటూరు | సంపుటి : 01 | సంచిక : 183 | చీఫ్-ఎడిటర్ : చల్లా శ్రీనివాసరావు | శనివారం 27 జూలై 2024 | పేజీలు : 8 | వెల :రూ 2-00

GUNTUR | VOL-01 | ISSUE - 183 | CHIEF EDITOR : CHALLA SRINIVASA RAO | 27 SATURDAY JUNE 2024 | PAGES : 8 | Rs :2-00


# వైకాపా హయాంలో రూ.9.74 లక్షల కోట్ల అప్పులు చేశారు: ఏపీ సీఎం చంద్రబాబు

అమరావతి: 2014-19 మధ్య పెట్టుబడులకు చిరునామాగా ఆంధ్రప్రదేశ్‌ను నిలిపామని సీఎం చంద్రబాబు అన్నారు. పెద్ద ఎత్తున పెట్టుబడులను ఆకర్షించామని. రూ. 16లక్షల కోట్లకు ఎంవోయూలు కుదుర్చుకున్నామని చెప్పారు. రూ. 5లక్షల కోట్లతో పరిశ్రమల ఏర్పాటుకు పనులు ప్రారంభమయ్యాయని తెలిపారు. వైకాపా అధికారంలోకి వచ్చాక ఆదాయం తగ్గి అప్పులు పెరిగాయని చెప్పారు. రూ. 9.74 లక్షల కోట్ల అప్పులు చేశారన్నారు. తలసరి అప్పు రూ. 1.44లక్షలుగా ఉందని చెప్పారు. వైకాపా హయాంలో జరిగిన ఆర్థిక అవకతవకలపై శాసనసభలో ఆయన శ్వేతపత్రం విడుదల చేశారు. తమపై ప్రజల పెట్టుకున్న నమ్మకాన్ని వమ్ముచేయబోమని చంద్రబాబు తెలిపారు.



**అభివృద్ధి చేస్తే తెలంగాణతో సమానంగా ముందుకు..**

"విభజన జరిగినప్పుడు చాలా సమస్యలు వచ్చాయి. గతంలో పింఛన్లు కూడా రావనే పరిస్థితులు నెలకొన్నాయి. రాష్ట్రంలో పట్టణ ప్రాంతాలు చాలా తక్కువగా ఉన్నాయి. దీంతో ఆదాయం తక్కువ వస్తోంది. సమైక్యాంధ్రప్రదేశ్‌లో ఏపీకి 46 శాతం, తెలంగాణకు 54 శాతం ఆదాయం వచ్చింది. కంపెనీలు, ఆస్తులు హైదరాబాద్‌లో ఉన్నాయి. పునర్విభజన చట్టంలోని షెడ్యూల్ 9, 10 సమస్యలు ఇంకా పరిష్కారం కాలేదు. సేవల రంగం అభివృద్ధి చెందితే రాష్ట్రం అభివృద్ధి సాధిస్తుంది. సేవల రంగం తెలంగాణకు వెళ్తే ఏపీకి వ్యవసాయం వచ్చింది. రాష్ట్రానికి సుదీర్ఘ తీర ప్రాంతం ఉండటం కలిసొచ్చే అంశం. అభివృద్ధి చేస్తే ఏపీ కూడా తెలంగాణతో సమానంగా ముందుకెళ్తుంది.

**నాకు పేరొస్తుందని పట్టిసీమను సరిగా నిర్వహించలేదు**

పోలవరం పూర్తి చేస్తే ప్రతి ఎకరాకు సాగు నీరందుతుది. రూ. 1667 కోట్లు ఖర్చు చేసి పట్టిసీమ ప్రాజెక్టు పూర్తి చేశాం. పట్టిసీమ పూర్తి చేయడం వల్ల రూ. 44 వేల కోట్ల ఆదాయం వచ్చింది. నాకు పేరొస్తుందని వైకాపా పాలనలో పట్టిసీమను కూడా సరిగా నిర్వహించలేదు. విజయవాడ, రాజమహేంద్రవరం, తిరుపతి, కడప విమానాశ్రయాలు అభివృద్ధి చేశాం. రాష్ట్రంలో 8 లక్షల మందికి నైపుణ్య శిక్షణ ఇచ్చాం. విశాఖ-చెన్నై, చెన్నై-బెంగళూరు పారిశ్రామిక కారిడార్లను అభివృద్ధి చేశాం. ఎన్ని ఇబ్బందులున్నా గతంలో సంక్షేమానికి బడ్జెట్‌లో 34 శాతం ఖర్చు చేశాం. పోలవరం ప్రాజెక్టు కోసం రూ. 11,762 కోట్లు కేటాయించాం. తెదేపా అధికారంలో కొనసాగి ఉంటే 2021 నాటికి పోలవరం పూర్తయ్యేది. పోలవరంపై కేంద్రం నిపుణుల కమిటీ వేసింది. ప్రాజెక్టుకు ఇబ్బందులు లేకుండా ఉండాలంటే కొత్త డయాఫ్రం వాల్ నిర్మించాలని వారు సూచించారు. ఇప్పుడు రూ. 990 కోట్లతో కొత్త డయాఫ్రం వాల్ కట్టాల్సిన పరిస్థితి.

**అమరావతిలో అభివృద్ధి కొనసాగి ఉంటే రూ. 3లక్షల కోట్ల ఆస్తి**

న్యూ ఎపిక్ సెంటర్ ద్వారా అమరావతి అభివృద్ధి చేస్తాం. గత అభివృద్ధి కొనసాగితే ఏఐకి రాజధాని నిలయంగా మారేది. అమరావతికి 30వేల మంది రైతులు 34,400 ఎకరాలు ఇచ్చారు. రాజధానిలో అభివృద్ధి కొనసాగి ఉంటే రూ. 3లక్షల కోట్ల ఆస్తి, 7లక్షల ఉద్యోగాలు వచ్చేవి. అమరావతికి పూర్వ వైభవం తీసుకొస్తాం. గతంలో పరిశ్రమల ద్వారా 7.72లక్షల ఉద్యోగాలు సృష్టించాం. వేగంగా అభివృద్ధి చెందే రాష్ట్రాల్లో రెండో స్థానంలో నిలిచాం. తలసరి ఆదాయం 13.2 శాతానికి తీసుకురాగలిగాం. గత ఐదేళ్లలో వ్యవసాయంలో వృద్ధి రేటు 5.7 శాతం, సేవల రంగంలో 2 శాతం తగ్గింది. వృద్ధి రేటు 13.5 నుంచి 10.5 శాతానికి పడిపోయింది. దీంతో జీఎస్‌డీపీ కంట్రిబ్యూషన్ రూ. 6.94 లక్షల కోట్లు తగ్గింది. రాష్ట్రానికి వచ్చే ఆదాయం కూడా రూ. 76,195 కోట్లు తగ్గిపోయింది.

**ప్రభుత్వ ఆస్తులు తాకట్టు పెట్టి అప్పులు**

ఇసుక అక్రమాల ద్వారా ***(మిగతా 2వ పేజీలో)***

## 'ఎమర్జెన్సీ' దారుణాలు.. 'షా కమిషన్' నివేదికపై రాజ్యసభ ఛైర్మన్ కీలక సూచన

దిల్లీ: దేశంలో అత్యయికస్థితి విధించిన సమయంలో చోటుచేసుకున్న దురాగతాలపై దర్యాప్తు చేసిన 'షా కమిషన్' నివేదిక అంశం రాజ్యసభలో ప్రస్తావనకు వచ్చింది. దాని ప్రామాణిక కాపీని సభలో ప్రవేశపెట్టే అవకాశాలను పరిశీలించాలని రాజ్యసభ ఛైర్మన్ జగ్‌దీప్ ధన్‌ఖడ్ కేంద్ర ప్రభుత్వానికి సూచించారు. ఆ నివేదికను బహిరంగపరచాలంటూ ఓ భాజపా ఎంపీ లేవనెత్తిన అంశాన్ని పరిగణనలోకి తీసుకోవాలని.. చట్టసభ సభ్యులు, పౌరులకు ఇది ప్రయోజనకరంగా ఉంటుందన్నారు.

## మీ దుర్మార్గపు కుట్రలు తిప్పికొడతాం.. కార్గిల్ నుంచి పాక్‌కు మోదీ హెచ్చరిక



లద్దాఖ్: దేశం కోసం ప్రాణాలు పణంగా పెట్టి పోరాడిన సైనికుల త్యాగాలకు యావత్ భారతావని ఎప్పటికీ రుణపడి ఉంటుందని అన్నారు ప్రధానమంత్రి నరేంద్రమోదీ కార్గిల్ 25వ విజయ దివస్‌ను పురస్కరించుకుని శుక్రవారం ఆయన లద్దాఖ్ వెళ్లారు. ద్రాస్‌లోని యుద్ధ స్మారకాన్ని సందర్శించి అమర జవాన్లకు నివాళులర్పించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. పాకిస్థాన్‌పై విరుచుకుపడ్డారు. ఉగ్రవాదాన్ని సమూలంగా పెకిలిస్తామని దాయాది దేశాన్ని మరోసారి గట్టిగా హెచ్చరించారు. "గతంలో పాకిస్థాన్ పాల్పడిన వికృత ప్రయత్నాలు విఫలమయ్యాయి. అయినా, చరిత్ర నుంచి ఆ దేశం ఎలాంటి గుణపాఠాలు నేర్చుకోలేదు సరికదా.. ఉగ్రవాదం, ప్రాక్సీ వార్‌తో ఇంకా మనపై కవ్వింపు చర్యలకు పాల్పడుతూనే ఉంది. ఈ రోజు నేను మాట్లాడే మాటలు.. ఉగ్రవాదులను తయారుచేస్తున్న వారికి (పాక్ సైన్యాన్ని ఉద్దేశిస్తూ) నేరుగా వినబడతాయి. ముష్కరులను పెంచి పోషిస్తున్న వారికి నేను చెప్పేది ఒక్కటే.. వారి దుర్మార్గపు కుట్రలు ఎన్నటికీ ఫలించవు. మా దళాలు ఉగ్రవాదాన్ని నలిపివేసి.. శత్రువులకు తగిన జవాబిస్తాయి" అని మోదీ పాక్‌ను హెచ్చరించారు. "కార్గిల్ యుద్ధానికి లద్దాఖ్ సాక్షిగా నిలుస్తుంది. అమరుల త్యాగాలకు గుర్తుగా విజయ్ దివస్ జరుపుకుంటున్నాం. మన బలానికి, సహనానికి, వాస్తవాలకు ఈ విజయగాథ నిదర్శనం. దేశం కోసం ప్రాణాలు పణంగా పెట్టిన సైనికులు చిరకాలం గుర్తుండిపోతారు. కార్గిల్ యుద్ధ సమయంలో సామాన్యుడిగా సైనికుల మధ్య ఉండే అదృష్టం నాకు దక్కింది. దేశం కోసం వారు చేసిన పోరాటం నా మదిలో నిలిచిపోయింది. లద్దాఖ్, జమ్మూకశ్మీర్ అభివృద్ధి కోసం ఎలాంటి సవాళ్లనైనా భారత్ అధిగమిస్తుంది. మరికొద్ది రోజుల్లో ఆర్టికల్ 370ని రద్దు చేసి ఐదేళ్లు పూర్తవుతాయి. ఇప్పుడు జమ్మూకశ్మీర్ ప్రజలు సరికొత్త భవిష్యత్తు కోసం ఎదురుచూస్తున్నారు. పెద్ద కలల గురించి మాట్లాడుకుంటున్నారు. ప్రస్తుతం కశ్మీర్ ప్రతిష్ఠాత్మక కార్యక్రమాలకు నిలయంగా ఉంది. ఈ భూలోక స్వర్గం శాంతి, సౌభ్రాతృత్వం వైపు వేగంగా పరిగెడుతోంది" అని మోదీ తెలిపారు. అంతకుముందు, యుద్ధ స్మారకం వద్ద కార్గిల్ అమరవీరులకు ప్రధాని నివాళులర్పించారు. వీర జవాన్ల కుటుంబ సభ్యులతో ముచ్చటించారు. ఈ సందర్భంగా షింకున్ లా టన్నెల్ ప్రాజెక్ట్ నిర్మాణపనులను ప్రధాని మోదీ ప్రారంభించారు. టన్నెల్ నిర్మాణ ప్రాంతం వద్ద వర్చువల్‌గా తొలి బ్లాస్ట్ చేశారు. 4.1 కిలోమీటర్ల పొడవైన ఈ ట్విన్ ట్యూబ్ టన్నెల్‌ను 15,800 అడుగుల ఎత్తులో నిర్మించనున్నారు. అత్యవసర పరిస్థితుల్లో సాయుధ దళాలను వేగంగా తరలించేందుకు, సైనిక సామగ్రిని చేరవేసేందుకు ఈ సొరంగం సమర్థంగా ఉపయోగపడనుంది. దీని నిర్మాణం పూర్తయితే ప్రపంచంలోనే అత్యంత ఎత్తయిన సొరంగంగా గుర్తింపు సాధించనుంది.

## రెడ్ బుక్ తెరవకముందే జగన్ గగ్గోలు పెడుతున్నారు



అమరావతి: తప్పు చేసిన వారందరి పేర్లు రెడ్ బుక్‌లో చేర్చి చట్ట ప్రకారం శిక్షిస్తామన్న మాటకు కట్టుబడి ఉన్నామని మంత్రి నారా లోకేశ్ స్పష్టం చేశారు. రెడ్ బుక్ తెరవక ముందే జగన్ దిల్లీ వెళ్లి గగ్గోలు పెడుతున్నారని ఎద్దేవా చేశారు. మాజీ ప్రధాని పీవీకి భారతరత్నపై స్పందించమని జగన్‌రెడ్డిని జాతీయ మీడియా కోరితే.. విజయసాయిరెడ్డి పేరు చెప్పి వెళ్లిపోయారని గుర్తు చేశారు. రెడ్ బుక్ విషయంలో మాత్రం జాతీయ మీడి యాను బతిమాలి పిలిపించుకుని ప్రచారం కల్పించారన్నారు. అధికారంలో ఉన్న ఐదేళ్లలో రెండు ప్రెస్‌మీట్లు పెట్టిన జగన్.. 11 సీట్లు వచ్చిన నెలలోపే ఐదు ప్రెస్‌మీట్లు పెట్టారని విమర్శించారు. జగన్ చెప్పే అసత్యాలకు.. అసెంబ్లీకి వస్తే వాస్తవాలు చెబుతామన్నారు.

## కొత్తింటికి రాహుల్ గాంధీ.. ఆఫర్ చేసిన హౌస్ కమిటీ!



దిల్లీ: కాంగ్రెస్ అగ్రనేత, లోక్‌సభలో ప్రతిపక్ష నేత రాహుల్ గాంధీకి కేంద్ర ప్రభుత్వం కొత్త నివాసాన్ని కేటాయించనుంది. సునేహ్రి బాగ్ రోడ్డులోని బంగ్లా నెంబర్ 5ను హౌస్‌కమిటీ ఆయనకు ఆఫర్ చేసినట్లు సంబంధిత వర్గాలు వెల్లడించాయి. ఆయన సోదరి ప్రియాంకాగాంధీ ఈ బంగ్లాను చూసేందుకు రావడంతో దీనిపై వార్తలు మొదలయ్యాయి. ఆ ఇంటి విషయంలో రాహుల్ రిప్లై ఇవ్వడమే ఇంకా మిగిలి ఉన్నట్లు సమాచారం. ఇటీవల జరిగిన సార్వత్రిక ఎన్నికల్లో రాహుల్ ఎంపీగా విజయం సాధించారు. ఈసారి ఆయన లోక్‌సభలో ప్రతిపక్ష నేతగా వ్యవహరిస్తున్నారు. అది క్యాబినెట్ ర్యాంకు హోదా కావడంతో టైప్ 8 బంగ్లాను పొందేందుకు ఆయన అర్హులు. టైప్ 8 బంగ్లాను క్యాబినెట్ మంత్రులు, సుప్రీంకోర్టు, దిల్లీ హైకోర్టు న్యాయమూర్తులు, సహాయ మంత్రులు, కేంద్ర ప్రభుత్వంలోని కీలక కార్యదర్శులకు కేటాయిస్తారు. గతేడాది పరువు నష్టం కేసులో రెండేళ్ల జైలు శిక్ష పడి లోక్‌సభలో అనర్హత వేటు పడటంతో రాహుల్ అధికారిక నివాసాన్ని ఖాళీ చేయాల్సి వచ్చింది. తర్వాత సుప్రీంకోర్టు ఆయనకు అనర్హతపై స్టే విధించింది. ఇక అప్పటి నుంచి 10 జనపథ్‌లోని తన తల్లి సోనియా గాంధీ నివాసంలోనే రాహుల్ ఉంటున్న విషయం తెలిసిందే.

## ఇండియా కూటమితో కలవటంపై తేల్చేసిన జగన్..



అమరావతి :ఏపీలో కొత్త రాజకీయ సమీకరణాలు మొదలయ్యాయి. ఢిల్లీ వేదికగా జగన్ చేసిన ధర్నా అనంతరం కొత్త లెక్కలు మొదలయ్యాయి. గత అయిదేళ్ల కాలంగా అవసరమైన సమయంలో ఎన్డీఏకు మద్దతిస్తూ వస్తున్న జగన్ రూటు మార్చారు. ఇప్పుడు టీడీపీ, జనసేన ఎన్డీఏలో భాగస్వాములుగా ఉ ండటంతో జగన్ ఇండియా కూటమి వైపు చూస్తున్నారు. ఢిల్లీలో కూటమి పార్టీలు జగన్ కు మద్దతిచ్చాయి. ఈ సమయంలో కాంగ్రెస్ పై జగన్ తన వైఖరి తేల్చి చెప్పారు.

**ఇండియా కూటమితో :** ఢిల్లీలో జగన్ ధర్నాకు ఇండియా కూటమి పార్టీలు మద్దతుగా నిలిచాయి. కాంగ్రెస్ నుంచి ఏ ఒక్కరూ హాజరు కాలేదు. ఇండియా కూటమి నేతలు తమతో కలిసి రావాలని జగన్ ను ఆహ్వానించాయి. ఈ అంశం పైన జగన్ స్పందించారు. తాము బీజేపీ, కాంగ్రెస్ తో సహా అన్ని పార్టీలను మద్దతుగా నిలవాలని ఆహ్వానించామన్నారు. అయితే, ఇండియా కటమి నుంచి కాంగ్రెస్ మినహా మిగిలిన పార్టీలు వచ్చాయని చెప్పారు. దీనికి కారణంగా కాంగ్రెస్ చెప్పాలన్నారు. రేవంత్ రెడ్డి ద్వారా చంద్రబాబు ఎలా టచ్ లో ఉన్నాడు అనేది కాంగ్రెస్ పార్టీ చెప్పాలని వ్యాఖ్యానించారు.

**కాంగ్రెస్ కు సంకేతాలు :** తమకు మద్దతుగా నిలిచిన పార్టీలకు తాము అండగా నిలుస్తామని జగన్ స్పష్టం చేసారు. దీంతో, ఈ నెల 30న ఢిల్లీ వేదికగా జరిగే ఇండియా కూటమి నిరసనకు వైసీపీ హాజరు పైన ఆసక్తి పెరుగుతోంది. కేజ్రీవాల్ ఆరోగ్యం క్షీణించినా ఆయనపై కనికరం చూపడంలేదని కూటమి నేతలు ఆరోపిస్తున్నారు. కేంద్రం తీరుకి వ్యతిరేకంగా ఈనెల 30న ఢిల్లీలోని జంతర్ మంతర్ వద్ద కూటమి నేతలు ఆందోళనకు సిద్ధమయ్యారు. జగన్ ధర్నాకు ఆప్ నేతలు మద్దతు పలికారు. దీంతో, ఆప్ ఆందోళనలో వైసీపీ పాల్గొంటుందా లేదా అనేది తేలాల్సి ఉంది.

**ఆప్ కు మద్దతుగా ఉంటారా :** కాంగ్రెస్ తమకు మద్దతిచ్చేందుకు ఎందకు రాలేదని జగన్ ప్రశ్నించటం ద్వారా..ఆ పార్టీ ముందుకు వస్తే తాను సానుకూలంగా ఉన్నాననే సంకేతాలు ఇచ్చినట్లు కనిపిస్తోంది. అదే సమయంలో రాజకీయ ప్రత్యర్థి ఎన్డీఏలో ఉండటంతో జగన్ నిర్ణయంపైన స్పష్టత రావాల్సి ఉంది. రాజ్యసభలో వైసీపీ కీలకంగా ఉంది. అటు ఎన్డీఏకు దూరమై ఇక ఇండియా కూటమితో కలుస్తారా..తటస్థంగానే అంశాల వారీగా వ్యవహరిస్తారా అనేది తేలాల్సి ఉంది. ఈ నెల 30న ఢిల్లీలో ఇండియా కూటమి ఆందోళనకు వైసీపీ హాజరవుతుందా లేదా అనే నిర్ణయం ఆధారంగా ఒక స్పష్టత వచ్చే అవకాశం కనిపిస్తోంది.

## అన్న క్యాంటీన్ల నిర్మాణం త్వరగా పూర్తి చేయాలి



అమరావతి: కార్పొరేషన్ల పరిధిలో రోడ్డు డివైడర్లపై ఉండే ఫ్లెక్సీలను తక్షణమే తొలగించాలని ఏపీ పురపాలక శాఖ మంత్రి పి.నారాయణ మున్సిపల్ కమిషనర్లను ఆదేశించారు. సచివాల యంలో రాష్ట్రంలోని 8 మున్సిపల్ కార్పొరేషన్ కమిషనర్లతో మంత్రి సమావేశమయ్యారు. ఆయా కార్పొరేషన్లలో చేపట్టాల్సి అభివృద్ధి కార్యక్రమాలు, టిడ్కో ఇళ్లపై చర్చించారు. నగరాల్లో పార్కులు, సెంట్రల్ డివైడర్లు, రోడ్ల గుంతలు, డ్రెయిన్లలో పూడిక తొలగింపుపై దృష్టి పెట్టాలని అధికారులకు సూచించారు. రోడ్లపై సెంట్రల్ డివైడర్లలో ఎలాంటి ఫ్లెక్సీలున్నా వెంటనే తొలగించాలని ఆదేశిం చారు. వాటి వల్ల ప్రమాదాలు జరుగుతున్నాయన్నారు. వానాకాలం నేపథ్యంలో డయేరియా వంటి అంటు వ్యాధులు ప్రబలకుండా చర్యలు చేపట్టాలని, టిడ్కో ఇళ్లు, అన్న క్యాంటీన్ల నిర్మాణం త్వరగా పూర్తి చేయాలని కమిషనర్లకు మంత్రి సూచించారు. టౌన్‌ప్లానింగ్‌పై ప్రజల నుంచి ఫిర్యాదులు రాకుండా చూడాలని స్పష్టం చేశారు.

## ఆ రాష్ట్రాలను విభజించే కుట్ర - మమతా బెనర్జీ

కోల్‌కతా: కేంద్ర ప్రభుత్వం ఇటీవల ప్రవేశపెట్టిన బడ్జెట్‌పై విపక్షాలు తీవ్ర అసంతృప్తి వ్యక్తంచేస్తోన్న సంగతి తెలిసిందే. దీంతో జులై 27న దిల్లీలో జరగనున్న నీతి ఆయోగ్ పాలకమండలి సమావేశానికి దూరంగా ఉంటామంటూ విపక్షాల కూటమి కి చెందిన వివిధ రాష్ట్రాల ముఖ్యమంత్రులు ప్రకటిస్తున్నారు. ఈక్రమంలో పశ్చిమబెంగాల్ సీఎం మమతా బెనర్జీ మాత్రం.. నీతిఆయోగ్ భేటీకి హాజరయ్యేందుకు సిద్ధమయ్యారు. బడ్జెట్‌లో కొన్ని రాష్ట్రాలపై వివక్ష చూపించారని.. ఇదే అంశాన్ని సమావేశంలోనే లేవనెత్తుతానని అన్నారు. దీంతోపాటు బెంగాల్ సహా పొరుగు రాష్ట్రాలను విభజించేందుకు కొందరు వ్యూహాలు పన్నుతున్నారని దీదీ ఆరోపించారు. "నీతి ఆయోగ్ సమావేశంలో కొద్దిసేపు ఉంటా. మాట్లాడేందుకు అవకాశం వస్తే.. బడ్జెట్‌లో విపక్షపాలిత రాష్ట్రాలపై చూపిన వివక్ష, బెంగాల్, పొరుగు రాష్ట్రాలను విభజించేందుకు జరుగుతోన్న కుట్రపై నిరసన వ్యక్తం చేస్తా. లేదంటే, సమావేశం నుంచి బయటకు వచ్చేస్తా" అని మమతా బెనర్జీ పేర్కొన్నారు. ఈ సందర్భంగా ఓ కేంద్ర సహాయ మంత్రి చేసిన ప్రతిపాదనను పరోక్షంగా ప్రస్తావించిన దీదీ.. బెంగాల్, బిహార్, ఝార?ండ్, అస్సాంలను విభజించే కుట్ర జరుగుతోందన్నారు. పార్లమెంటు సమావేశాలు జరుగుతోన్న వేళ వస్తోన్న ఇటువంటి ప్రకటనలను తీవ్రంగా ఖండిస్తున్నానన్నారు. ఇటీవల బడ్జెట్‌లో విపక్షపాలిత రాష్ట్రాలపై కేంద్ర ప్రభుత్వం వివక్ష చూపించిందని, ఇది సమాఖ్యస్ఫూర్తికి విరుద్ధమని ఇండియా కూటమిలోని పార్టీలు ఆరోపిస్తున్నాయి. దీనికి నిరసనగా ప్రధాని నరేంద్రమోదీ అధ్యక్షతన శనివారం జరిగే నీతి ఆయోగ్ గవర్నింగ్ కౌన్సిల్ సమావేశానికి దూరంగా ఉంటామని పలు రాష్ట్రాలు ప్రకటించాయి. తమిళనాడు ముఖ్యమంత్రి ఎంకే స్టాలిన్, కేరళ సీఎం పినరయి విజయన్, పంజాబ్ సీఎం భగవంత్



మాన్‌తోపాటు కాంగ్రెస్ పాలిత రాష్ట్రాలైన కర్ణాటక, హిమాచల్, తెలంగాణ ముఖ్యమంత్రులు కూడా ఈ సమావేశానికి దూరంగా ఉండనున్నట్లు సమాచారం. అయితే, ఝార?ండ్ సీఎం హేమంత్ సోరెన్ మాత్రం ఈ భేటీకి హాజరు కానున్నట్లు తెలుస్తోంది.

# విజృంభిస్తున్న విష జ్వరాలు కిటకిటలాడుతున్న ఆసుపత్రులు

## దోమలు వృద్ధి చెందే సమయం ఇదే





రాయల్ జర్నలిజం ( రామసముద్రం ) జులై 26 : రామసముద్రం మండలంలో వాతావరణం మార్పు వల్ల గ్రామాలు, పట్టణాలు అనే తేడా లేకుండా విష జ్వరాలు ప్రబలుతున్నాయి.ఏ ఇంటికి వెళ్లిన జ్వరపీడితులు ఉంటున్నారు. చిన్నా, పెద్ద అనే తారతమ్యం లేకుండా దగ్గు, జలుబు, జ్వరంతో పెద్ద సంఖ్యలో జనం బాధపడుతున్నారు. వాతావరణంలో వస్తున్న మార్పులతో ప్రజలు అనారోగ్యం పాలవుతున్నట్లు వైద్య, ఆరోగ్యశాఖవర్గాలు చెబుతున్నాయి. అయితే ప్రతీ వర్షాకాలంలో వైరల్ వ్యాధుల వ్యాప్తిఎక్కువగా ఉంటుంది. అయితే ఈసారి దగ్గు, జలుబు, జ్వరం, ఒంటినొప్పుల వంటి సమస్యలు రోజుల తరబడి ఉండడంతో ప్రజలు తీవ్ర అనారోగ్యం బారిన పడుతున్నారు.రోజురోజుకూ జ్వర పీడితుల సంఖ్య పెరుగుతుండడంతో ప్రభుత్వ, ప్ర యివేటు ఆసుపత్రులు జ్వర బాధితులతో కిక్కిరిసిపోతున్నాయి. జలుబు, దగ్గు, విరేచనాలు, జ్వరంతో ఎక్కువ మంది ఆసుపత్రుల్లో చేరుతున్నారని వైద్యులు చెబుతున్నారు.

### దోమలు వృద్ధి చెందే సమయం ఇదే

ప్రస్తుతం వర్షాకాలం కావడంతో దోమలు బాగా వృద్ధిచెందుతున్నాయని, దీంతో దోమకాటు పెరిగిపోవడం కారణంగానే సీజనల్ వ్యాధులు ప్రబలుతున్నాయని వైద్యులు చెబుతున్నారు. దోమ కాటుతో ఒకరి నుంచి మరొకరికి వేగంగా వైరల్ జ్వరాలు అంటుకుంటున్నాయి.వైరల్ ఫీవర్స్ బాధితుల సంఖ్య పెరిగిపోతుండడంతో ప్రభుత్వ, ప్రయివేటు ఆసుపత్రుల రోజువారీ ఓపీల్లో ముప్పాతికవంతు జ్వర పీడితులే ఉంటున్నారంటే విష జ్వరాల వ్యాప్తి ఎంత వేగంగా ఉందో అర్థమవుతోంది.

### టైఫాయిడ్,మలేరియా,డెంగ్యూ

దోమకాటు పెరిగిపోతుండడంతో డెంగీ, మలేరియా, టైఫాయిడ్ లక్షణాలతోనూ పెద్ద సంఖ్యలో జనం ఆసుపత్రుల పాలవుతున్నారు. డెంగీ, మలేరియా లక్షణాలున్న వారికి ప్రత్యేకంగా చికిత్స అందిస్తున్నట్లు వైద్యాధికారులు చెబుతున్నారు. అయితే ఇప్పటి వరకు రాష్ట్రంలో ఏ జిల్లాలోనూ ప్రమాదకరస్థాయిలో డెంగీ, మలేరియా కేసులు నమోదు కాలేదని రాష్ట్ర ప్రజారోగ్యశాఖ చెబుతోంది. టైఫాయిడ్, మలేరియా లక్షణాలతో ఆసుపత్రులకు వచ్చేవారికి మెరుగైన చికిత్స అందించాలని రాష్ట్రంలోని అన్ని ప్రభుత్వ, ప్రయివేటు ఆసుపత్రులను ఆదేశించినట్లు తెలుస్తుంది. గ్రామీణ ప్రాంతాల్లో విష జ్వరాలు విజృంభిస్తున్న నేపథ్యంలో అప్రమత్తంగా ఉండాలని రామసముద్రం ప్రభుత్వ వైద్యశాల డాక్టర్ లీల తెలిపారు . ఇంటింటికీ వెళ్లి జ్వర పీడితులను గుర్తించి వారిని సమీపంలోని ప్రభుత్వ ఆసుపత్రులకు తీసుకొచ్చి లేక సమీపంలోని ఆశ, ఏ ఎన్ ఎం కు తెలియజేయాలని తెలిపారు. తమ పరిధిలోని గ్రామాల్లో ఇదివరకే ఇంటింటికీ వెళ్లి జ్వర సర్వే నిర్వహించారని తెలిపారు.

### పారిశుద్ధ్యం లోపం పొంచి ఉన్న ప్రమాదం

పరిసరాలను పరిశుభ్రంగా ఉంచుకోకపోవడంతో దోమకాటు పెరిగిపోవడం,విషజ్వరాలతోపాటు శ్వాసకోశ సంబంధిత వ్యాధులు విజృంభిస్తున్నాయని వైద్యులు చెబుతున్నారు. కొన్ని పంచాయితీలు పారిశుద్ధ్య లోపం వీధుల పైన మురికి నీరు ప్రవహించడం,కాలువల శుభ్రత లేకపోవడం వాటర్ ట్యాంకులు క్లీన్ చేయకపోవడం కలిసి తనీరు తాగటం వలన విషజ్వరాల బాధితులు చేరుతున్నారు. రానున్న ఒకటి, రెండు వారాల్లో విషజ్వరాలు మరింత వేగంగా విజృంభిస్తాయని వైద్యులు హెటచ్చరిస్తున్నారు.

### డాక్టర్ లీల ప్రాథమిక ఆరోగ్య కేంద్రం రామసముద్రం

విష జ్వరాల విషయంలో ప్రజలు భయాందోళన చెందవద్దని, జాగ్రత్తలు తీసుకుంటూ సకాలంలో వైద్యం తీసుకోవాలని గ్రామాలు, వైద సిబ్బంది, ఆశా వర్కర్లను అప్రమత్తం చేశామని చెప్పారు. పీహెచ్‌సీల్లో, ఆసుపత్రుల్లో అన్నిరకాల మందులు అందుబాటులో ఉన్నాయన్నారు. దోమల నివారణకు గ్రామీణాభివృద్ధి, పట్టణాభివృద్ధి శాఖల సమన్వయంతో శానిటేషన్ పనులు నిర్వహిస్తున్నామన్నారు. చిన్నారులకు తీవ్రమైన జ్వరం ఉంటే నిర్లక్ష్యం చేయకుండా వెంటనే సమీపంలోని ప్రభుత్వ ఆసుపత్రికి తీసుకెళ్లి వైద్యం చేయించాలని తల్లిదండ్రులకు సూచించారు.



ప్రతీ ఒక్కరూ పరిసరాలను పరిశుభ్రంగా ఉంచుకోవాలని పిలుపునిచ్చారు. పరిసరాల్లో నీరు నిల్వ ఉండకుండా చూసుకుంటే దోమల వృద్ధి తగ్గుతుందని, దాంతో దోమకాటుతో వచ్చే మలేరియా,డెంగీ జ్వరాలు దరీ చేరవని సూచించారు.

# విజయవంతంగా నిర్వహించిన గ్రామసభ



రాయల్ జర్నలిజం ( బాపట్ల ) జూలై 26 : నల్లమోతు వారి పాలెం లో జలజీవన్ మిషన్ మరియు ఓడిఎఫ్ లు పై జరిగిన ప్రత్యేక గ్రామ సభలో ఎంపీటీసీ సభ్యులు మరియు బాపట్ల జిల్లా మాజీ సైనిక సంక్షేమ సంఘం అధ్యక్షులు తాంద్ర సాంబశివరావు పాల్గొన్నారు. గ్రామ సభలో పాల్గొన్న గ్రామ పెద్దలు గ్రామ ప్రయోజనాల దృష్ట్యా అడిగిన పలు అంశాలతో పంచాయతీ సెక్రటరీ పి వేంకటేశ్వర రావు మరియు ఎంపీటీసీ తాంద్ర సాంబశివరావు లు ఏకీభవించి గ్రామాభివృద్ధి లో అందరం కలిసి కట్టుగా పనిచేసి గ్రామంలోని సమస్యలు పరిష్కరించే విధంగా కృషి చేయటానికి తమ శాయశక్తులా కృషి చేద్దాం అని నిర్ణయించటం శుభపరిణామం అని గ్రామస్తులు కొనియాడారు. గ్రామంలో ఉన్న పలు సమస్యలపై అదేవిధంగా గతంలో జరిగిన అవకతవకలపై గ్రామస్తులకు మరియు గ్రామ పెద్దలకు ఉన్న అనుమానాలను నివృత్తి చేయకుండా అధికారులు మొఖం చాటేయడం మంచి పద్ధతి కాదు అని ఎంపీటీసీ తాంద్ర ఉద్ఘాటించారు. గ్రామ సభలో గ్రామ టిడిపి ఇన్చార్జి మునిపల్లె చిన్న, జనసేనా ఇన్చార్జి గరిగంటి శ్రీనివాసరావు, టిడిపి నాయకులు మాడా శ్రీనివాసరావు, సచివాలయం సిబ్బంది మరియు గ్రామస్తులు పాల్గొన్నారు.

# రోటరీ క్లబ్ ఆధ్వర్యంలో పౌష్టికాహారం అందజేత



రాయల్ జర్నలిజం ( బాపట్ల ) జూలై 26 : రోటరీ క్లబ్ ఆఫ్ బాపట్ల వారి ఆధ్వర్యంలో వివేకానంద కాలనీలోని అర్బన్ హెల్త్ సెంటర్లో 30 మంది గర్భిణీస్త్రీలకు, బాలింతలకు పౌష్టికాహారం శుక్రవారం అందజేయడం జరిగినది. డిస్టిక్ గవర్నర్ డిసిగ్నెటెడ్ మంత్ లోభాగంగా ఈ కార్యక్రమం నిర్వహించారు. రోటరీ అధ్యక్షులు కోళ్ల పూడి ఉపేంద్ర గుప్తా మాట్లాడుతూ గర్భిణీ స్త్రీలు మరియు బాలింతలు అందరూ కూడా ప్రతిరోజు ఆహారంలో ఆకుకూరలు, సంపూర్ణ పోషకాహారం గల పాలు, గుడ్డును తీసుకోవాలన్నారు. దీనివల్ల మీకు పుట్టబోయే బిడ్డ ఎంతో ఆరోగ్యంగా పుడతారని, బిడ్డ పుట్టిన వెంటనే వచ్చే ముర్రిపాలు బిడ్డకు అందజేస్తే బిడ్డ ఆరోగ్యంగా ఉంటారనిఅన్నారు.ఈ కార్యక్రమంలో రోటరీ కార్యదర్శి వేజెండ్ల శ్రీనివాసరావు డాక్టర్ త్రివేణి , కొల్లా శ్రీనివాసరావు, ఏలూరి హరిబాబు, జిట్టా శ్రీనివాసరావు, జాగర్లమూడి లక్ష్మి, డాక్టర్ వీర రాఘవయ్య, ఎస్ కే మస్తాన్వలి, తోట కృష్ణ, ఎస్. రమేష్ బాబు తదితరులు పాల్గొన్నారు.

# నీటి పరిమితి ప్రాంతాల అభివృద్ధికి ప్రభుత్వం చర్యలు



రాయల్ జర్నలిజం ( బాపట్ల ) జూలై 26 : సి.ఆర్.జెడ్ కింద తీరప్రాంతాలు, దాని ప్రాదేశిక నీటి పరిమితి ప్రాంతాల అభివృద్ధికి ప్రభుత్వం చర్యలు తీసుకుంటుందని జిల్లా కలెక్టర్ జె వెంకట మురళి చెప్పారు. సి ఆర్ జెడ్ (కోస్టల్ రెగ్యులేషన్ జోన్) 2019 నోటిఫికేషన్ అమలు కొరకు ప్రజాభిప్రాయ సేకరణ ప్రక్రియ శుక్రవారం స్థానిక కలెక్టరేట్ లో జరిగింది. పర్యావరణాన్ని సులక్షణంగా కాపాడుకుంటూనే తీర ప్రాంతాలు అభివృద్ధి చేసుకోవాలని జిల్లా కలెక్టర్ తెలిపారు. ప్రకృతి సిద్ధంగా ఏర్పడిన మడ అడవులు, వాగులు, ఇసుకదిన్నెలు మత్స్యకారులకు జీవనోపాధి కల్పిస్తూ, వారి సంరక్షణకు ఎంతో ఉపయోగంగా ఉంటుందన్నారు. మత్స్యకారులు తరతరాలుగా సముద్రంలోని మత్స్య సంపదపై ఆధారపడి జీవిస్తున్నారని వివరించారు. ప్రకృతిని దెబ్బతీయకుండానే అభివృద్ధి చేస్తూ భావితరాల కొరకు పర్యావరణాన్ని కాపాడాల్సిన బాధ్యత అందరిపై ఉందన్నారు. సముద్ర తీర ప్రాంతం బాపట్ల జిల్లాలో 74 కిలోమీటర్ల దూరంలో విస్తరించి ఉందని కలెక్టర్ వెంకట మురళి తెలిపారు. 492 చదరపు కిలోమీటర్ల విస్తీర్ణంలో కోస్టల్ రెగ్యులేషన్ జోన్ ఏర్పాటు కానుందన్నారు. తద్వారా జిల్లా ప్రజలకు కలిగే ప్రయోజనం, చేపట్టే అభివృద్ధి అంశాలపై చర్చించారు. పర్యాటక రంగంగా ఈ ప్రాంతం మరింత అభివృద్ధి చెందుతుందని తెలిపారు. పర్యాటకులు, సందర్శకులు విరివిగా రావడానికి సిఆర్.జెడ్ లో ప్రత్యేక ఏర్పాట్లు చేస్తున్నట్లు తెలిపారు. పర్యాటకులు బీచ్ కి వచ్చిన సమయంలో సముద్రంలో మునిగే వారికి సౌకర్యం, తదుపరి స్నానాలు చేయడం, దుస్తులు మార్చుకోవడానికి, సేద, విశ్రాంతి పొందడానికి విశ్రాంతి గదులు, రిసార్ట్స్ లు వస్తాయన్నారు. పలు రకాలుగా అభివృద్ధి కార్యక్రమాలు జోన్ పరిధిలోకి వస్తాయన్నారు. అభివృద్ధి జరగాలంటే ప్రకృతిని కొంత విలువగా చెల్లించాల్సిన అవసరం ఉందని వివరించారు. ప్రత్యామ్నాయ మార్గాలు లేవనే విషయాలను పరిగణలోకి తీసుకోవాలన్నారు. సి ఆర్ జెడ్ లో అభివృద్ధి లేని ప్రాంతాల విస్తీర్ణం కుదించాలని రిసార్ట్స్ యజమానులు, స్వచ్ఛంద సంస్థల ప్రతినిధులు, పలు గ్రామాల ప్రజలు కోరారు. తీర ప్రాంతాలలో గ్రామసభలు నిర్వహించి ప్రజలకు అవగాహన కల్పించాలని తెలిపారు. పలు సమస్యలను అధికారుల దృష్టికి తెచ్చారు. ఈ కార్యక్రమంలో జిల్లా సంయుక్త కలెక్టర్ బి సుబ్బారావు, పొల్యూషన్ కంట్రోల్ బోర్డు ఈఇ రాఘవరెడ్డి, ఎన్.సి.ఎస్.సి.ఎం ఈఇ శాస్త్రవేత్తలు కె సౌందర్ రాజన్, ఆర్ సమనిధి, ఏపీ సి జెడ్ ఎంఏ ఈ మీరా షేక్ సుభాని, ప్రజలు, తదితరులు పాల్గొన్నారు.

# మా భూమిని ఆక్రమించి మాపైనే దౌర్జన్యం చేస్తున్నారు



బి కొత్తకోట రాయల్ జర్నలిజం:–తమ భూమిని ఆక్రమించుకొని మా పైనే దౌర్జన్యం చేస్తున్నారని బి.కొత్తకోట మండలం, కోటావూరు పంచాయతీ, కాండ్లమడుగు క్రాసుకు చెందిన శాంతిప్రియ ఆమె భర్త వెంకటేశ్వర ప్రసాద్ లు ఆరోపించారు. శుక్రవారం మదనపల్లె ప్రెస్ క్లబ్ కార్యాలయం నందు ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆమె మాట్లాడుతూ కోటావూరు పంచాయతీ పరిధిలోని సర్వే నెంబర్ 386లో 1.25 సెంట్లు భూమి ఉందని, అందులో తమ వాటా 48 సెంట్లు ఉందన్నారు. అయితే ఈ భూమి నేషనల్ హైవే పక్కన ఉండడంతో ఇటీవల కాలంలో ధరలు అమాంతం పెరిగిపోయిందని, ఇదే సర్వే నెంబరులో సహ భాగస్తులైన టి.నారాయణ, టి.వెంకటేష్, టి.కృష్ణమూర్తి, టి.హరికృష్ణ, టి.నాగరాజు, టి.సుధాకర్ అనే వ్యక్తులు తమ వాటా 48 సెంట్ల భూమిని ఆక్రమించుకుని తమపైనే దౌర్జన్యం చేస్తూ బెదిరింపులకు పాల్పడుతున్నారని ఆరోపించారు. పైగా తామే భూములు ఆక్రమించుకున్నట్లు తప్పుడు ప్రచారం చేస్తున్నారని విమర్శించారు. తమపై దుర్భాషలాడి అనేకమార్లు దాడులు చేసి గాయపరిచడమే కాకుండా ఏఎస్ఐ సమక్షంలో చంపుతామని బెదిరించారని వీడియో క్లిప్పింగ్ చూపిస్తూ ఆవేదన వ్యక్తం చేశారు. ఈ విషయంపై బి.కొత్తకోట పోలీసులు, మదనపల్లె డి.ఎస్.పి, జిల్లా ఎస్పీలకు ఫిర్యాదు చేశామన్నారు. అయితే ఇంతవరకు వారిపై ఎటువంటి చర్యలు చేపట్టలేదన్నారు. అంతేకాకుండా సదరు భూమిపై న్యాయస్థానం మాకు ఇంజక్షన్ ఆర్డర్ కూడా ఇచ్చిందన్నారు. అయినప్పటికీ వారు భూమిలో దుక్కులు చేసి ఇష్టానుసారంగా వ్యవహరిస్తున్నారన్నారు. కావున పోలీసు ఉన్నతాధికారులు వారి ఆగడాలను అరికట్టాలని, సదరు వ్యక్తుల నుండి తమకు ప్రాణహాని ఉందని, వారి నుండి మాకు రక్షణ కల్పించి, మా వాటా భూమి మాకు దక్కే విధంగా చర్యలు తీసుకోవాలని విజ్ఞప్తి చేశారు.

# వ్యవసాయం నిలవాలి- రైతు గెలవాలి


## రాష్ట్రస్థాయి రైతు సమ్మేళనం విజయవంతం చేయండి: రంగారెడ్డి రైతులకు పిలుపు

రాయల్ జర్నలిజం ( రాయచోటి ) జూలై 26 : రాష్ట్రంలో వ్యవసాయం నిలవాలి – రైతు గెలవాలి అనే నినాదంతో ఈనెల 29 నుంచి మూడు రోజులు మదనపల్లె పట్టణం ఎన్వీఆర్ ఫంక్షన్ హాల్ లో జరిగే రాష్ట్ర స్థాయి రైతు సమ్మేళనం రైతులు ప్రజలు పాల్గొని విజయవంతం చేయాలని అన్నమయ్య జిల్లా రైతు సంఘం ప్రధాన కార్యదర్శి వంగిమళ్ళ రంగారెడ్డి కోరారు రాయచోటి పట్టణంలో అంబేద్కర్ విగ్రహం దగ్గర శుక్రవారం రైతు సమ్మేళనం కరపత్రాలను విడుదల చేశారు ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ భారతదేశానికి స్వాతంత్రం వచ్చి ఏడు దశాబ్దాలు దాటిపోతున్న రైతు గౌరవంగా జీవించగలిగే పరిస్థితులు లేవన్నారు పాలకుల విధానాల కారణంగా రైతులు కౌలు రైతులు గ్రామీణ చేతి వృత్తిదారుల స్థితిగతులు రోజురోజుకు దిగజారి పోతున్నాయని ఆయన ఆవేదన వ్యక్తం చేశారు రైతులు పండించే పంటలకు గిట్టుబాటు ధర లేక నకిలీ విత్తనాలు నకిలీ పురుగు మందులు వాడకం వల్ల రైతులకు దిగుబడి తగ్గి నష్టాల పాలవుతున్నారు దీంతో అప్పులు తీర్చలేక పలువురు రైతులు ఆత్మహత్యలు చేసుకుంటున్నారని రంగారెడ్డి ఆవేదన వ్యక్తం చేశారు కేంద్ర ప్రభుత్వం రైతుల కోసం మూడు నల్ల వ్యవసాయ చట్టాలను తెచ్చి వ్యవసాయ రంగాన్ని కార్పొరేట్ల చేతుల్లో పెట్టి ఆలోచన చేస్తుందన్నారు రైతులే దేశానికి ఎన్నెముకంటూ కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు రైతును నిర్లక్ష్యం చేయడం జరుగుతుందన్నారు. డాక్టర్ ఎంఎస్ స్వామినాథన్ సిఫార్సులు ప్రకారం రైతాంగ ఉత్పత్తులకు మద్దతు ధరలు దక్కడం లేదు రైతులు కౌలు రైతులకు అవసరమైన రుణాలు అందడం లేదు పంటలన్నిటికీ పంటల బీమా అందని ద్రాక్ష అయింది ప్రకృతి వైపరీత్యాల వల్ల నష్టపోయిన రైతులకు నష్టపరిహారం దక్కేది అంతంత మాత్రమేనని రంగారెడ్డి తెలిపారు నీటి ప్రాజెక్టుల పరిస్థితి దారుణంగా ఉందన్నారు వెలుగల్లు ప్రాజెక్టు నిర్మాణం పూర్తయిన కాలవల నిర్మాణం చేపట్టక పోవడంతో సాగునీరు అందక ప్రాజెక్టు కింద భూములు సాగుకు నోసుకోక బిల్లుగా దర్శనమిస్తున్నాయని రంగారెడ్డి ఆరోపించారు.

# ప్రమాదం జరిగితే గాని పట్టించుకోరా ??

## విద్యుత్ తీగలపై ఉన్న రాగి చెట్లను తొలగించండి ప్రభు : రైతు నాగరాజు ఆవేదన

రాయల్ జర్నలిజం ( రామసముద్రం ) జులై 26 : రామసముద్రం మండలం పెద్ద కురపల్లి పంచాయతీ మట్లవారిపల్లి గ్రామానికి చెందిన రైతు జి నాగరాజు ఆవేదన వ్యక్తం చేస్తూ అతను మాట్లాడుతూ పెద్దకురపల్లి మట్లవారిపల్లి కి పోవు దారి నందు మాభూమి వేరే వారి భూమి గేనుములో రెండు రాగి చెట్లు ఉన్నవి అవి పెద్దవై 30–3 విద్యుత్ లైను పైన కొమ్మలు తగులుతున్నాయని ఈ వర్షానికి గాలికి విరిగిపడితే భారీగా నష్టం వాటిల్లుతుందని ప్రజలు,పిల్లలు,పశువులు నిత్యం తిరుగుతుంటారని నా సొంత పొలంలోనే నేను కూడా ఇల్లు నిర్మించుకున్నానని ఆ ఇంటి పైన కూడా పడే ప్రమాదం ఉందని తెలిపారు. చెట్లు విరిగి లైన్ పైన పడితే దాదాపు విద్యుత్ స్తంభాల కూడా భారీగా విరిగిపోతాయని ఇదివరకే దీనిపైన తహసిల్దార్ కార్యాలయంలో కరెంట్ ఆఫీస్ లో



కూడా ఫిర్యాదు చేశానని ఎవరు స్పందించలేదని వాపోయాడు ఏదైనా ప్రమాదం జరిగినప్పుడు వచ్చి న్యాయం చేస్తారా అని ఇకనైనా సంబంధిత అధికారులు స్పందించి ఆ రాగి మాండ్లను వైదొలిగించాలని వేడుకున్నారు.

# వైకాపా హయాంలో రూ.9.74 లక్షల కోట్ల అప్పులు చేశారు: ఏపీ సీఎం చంద్రబాబు

(మొదటి పేజీ తరువాయి)

రాష్ట్రానికి రూ.7వేల కోట్లు, గనుల దోపిడీ ద్వారా రూ.9,750 కోట్ల నష్టం జరిగింది. పోలవరం పూర్తయి ఉంటే రూ.45వేల కోట్ల ఆదాయం వచ్చేది. గత ప్రభుత్వం కేంద్ర పథకాలను సరిగా వినియోగించలేదు. స్థానిక సంస్థలకు కేంద్రం కేటాయించిన నిధులను మళ్లించారు. స్టేట్ డెవలప్‌మెంట్ కార్పొరేషన్ ద్వారా ప్రభుత్వ ఆస్తులు తాకట్టు పెట్టి అప్పులు చేశారు. 33 విభాగాల్లో ఉన్న రూ.4,700 కోట్లు మళ్లించారు. స్పెషల్ మార్జిన్ పేరుతో రూ.20,676 కోట్లు ఏపీఎస్‌బీసీఎల్‌కు మళ్లించారు. ఏఆర్‌ఈటీ పెట్టి రూ.14,275 కోట్లు మళ్లించారు. 15 ఏళ్ల ఆదాయం మళ్లించేందుకు ఏఆర్‌ఈటీ పెట్టారు. విశాఖపట్నంలో రూ.1,942 కోట్ల విలువైన ఆస్తులు తాకట్టు పెట్టారు. దాదాపు రూ.40వేల కోట్ల విలువైన ఆస్తులను కబ్జా చేశారు. స్థానిక సంస్థల నుంచి రూ.3,142 కోట్లు, డిస్కంల నుంచి రూ.2,66 కోట్లు, ప్రభుత్వ ఉద్యోగుల సేవింగ్స్ రూ.5,243 కోట్లు మళ్లించారు" అని చంద్రబాబు వివరించారు.

### సూపర్ సిక్స్‌లోని అన్ని హామీలు అమలు చేస్తాం

ప్రజల జీవన ప్రమాణాలను ఏవిధంగా పెంచాలనేది ఆలోచిద్దామని సభ్యులను ఉద్దేశించి సీఎం అన్నారు. ప్రపంచంలోని ఉత్తమ విధానాలను అవలంబిద్దామని.. వినూత్నమైన విధానాలతో రాష్ట్రాన్ని బాగుచేద్దామని చెప్పారు. "ఇచ్చిన మాట ప్రకారం సూపర్ సిక్స్‌లోని అన్ని హామీలను అమలు చేస్తాం. అటు కేంద్ర ప్రభుత్వ సాయం.. ఇటు మనం కూడా కష్టపడి ఇచ్చిన మాట నిలబెట్టుకునేందుకు ముందుకెళ్లాలి. గత పాలకులు రాష్ట్రానికి ఎంత అన్యాయం చేశారో ప్రజలకు తెలియాలి. అందుకే శ్వేతపత్రాలు విడుదల చేశాం. ఏపీని మళ్లీ రీబిల్డ్ చేయాలి. ప్రజలు పెట్టిన నమ్మకాన్ని వమ్ముచేయకుండా మనమంతా అనునిత్యం పనిచేయాలి" అని సీఎం కోరారు.

### గోదావరి వరద బాధితుల్ని ఆదుకుంటాం

గోదావరి వరద బాధితుల్ని ఆదుకుంటామని ముఖ్యమంత్రి చంద్రబాబు ప్రకటించారు. శుక్రవారం శాసనసభలో ఆయన మాట్లాడుతూ.. తూర్పు, పశ్చిమగోదావరి, కోనసీమ, కాకినాడ, ఏలూరు జిల్లాలు వరద ప్రభావానికి గురయ్యాయని తెలిపారు."4,317 ఎకరాల్లో వరి పంట దెబ్బతింది. 1.06 లక్షల ఎకరాల్లో వరి నాట్లు ముంపునకు గురయ్యాయి. మొక్కజొన్న, పత్తి లాంటి పంటలు కూడా దెబ్బతిన్నాయి. అల్లూరి జిల్లాలోనూ కొన్ని చోట్ల వరద ప్రభావం ఉంది.ఇళ్లు నీట మునిగిన బాధితుల కోసం ప్రభుత్వం సహాయక శిబిరాలు ఏర్పాటు చేసింది. శిబిరాల్లో ఉన్న వారికి రూ.3వేల చొప్పున ఆర్థిక సాయం, 25 కేజీల బియ్యం, లీటర్ పామాయిల్, కందిపప్పు, బంగాళదుంపలు, ఉల్లిపాయలు కేజీ చొప్పున అందిస్తాం. వ్యవసాయశాఖ, హోంశాఖ మంత్రులు క్షేత్రస్థాయికి వెళ్లి వరదబాధితుల్ని పరామర్శించాలని ఆదేశించా. దిల్లీలో నీతిఆయోగ్ సమావేశం కారణంగా బాధితుల్ని పరామర్శించేందుకు వెళ్లలేకపోతున్నా. పంట నష్టాన్ని ప్రాథమికంగా అంచనా వేయాలని మంత్రులు, అధికారులకు ఆదేశాలిచ్చాం" అని సీఎం తెలిపారు.

# రాష్ట్ర మహిళా కమిటీ సమావేశంలో ముఖ్య అతిథిగా హోం మంత్రి వంగలపూడి అనిత



విజయవాడ ,జులై 26 (రాయల్ జర్నలిజం ):రాష్ట్ర తెలుగు మహిళ కమిటీ ఆధ్వర్యంలో సమావేశం జరిగింది .ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా శ్రీమతి వంగలపూడి అనిత రాష్ట్ర హోం శాఖ మంత్రి పాల్గొన్నారు .ఈ కార్యక్రమం విజయవాడ మురళి కన్వెన్షన్ 3 స్టార్ హోటల్ నందు ప్రత్యేక మహిళా కమిటీ సమావేశం జరిగినది .రాష్ట్ర మహిళా కార్యదర్శి తమరాపు రమణమ్మ హోంమంత్రిని ప్రత్యేకంగా కలిసి మహిళల సమస్యలు వివరించారు . ఈ కార్యక్రమంలో మహిళలు పాల్గొన్నారు .

# ఆర్యవైశ్య సంఘ నూతన కార్యవర్గ సభ్యులకు సత్కారం



భీమవరం,జులై 26 (రాయల్ జర్నలిజం):ఆర్యవైశ్య సంఘంకు నూతనంగా ఎంపిక అయిన అధ్యక్షులుగా కంచర్ల కొండ,కార్యదర్శిగా అనంతపల్లి చలపతిరావు,కోశాధికారిగా చక్కా శ్రీనివాస్ ను మార్నింగ్ కాఫీ క్లబ్ వారు శుక్రవారం ఘనంగా సత్కరించారు. సంఘాలు సమాజానికి సేవలు చేస్తూ సంఘానికి, మీకు మంచి పేరును తీసుకురావాలని క్లబ్ కన్వీనర్ బొండా రాంబాబు,కో కన్వీనర్ వోలేటి శ్రీను, పి.ఆర్.ఒ భట్టిప్రోలు శ్రీనివాసరావు లు అన్నారు. తప్పకుండా సంఘం అభివృద్ధి కి క్రుషి చేస్తామని సమాజ సేవ చేస్తామని సన్మాన గ్రహీతలు అన్నారు .ఈ కార్యక్రమంలో మానేపల్లి వెంకన్నబాబు,గుండు సుమూర్తి,కనగర్ల కిషోర్,కారుమూరి కిరణ్,సకల కుమార్,అనంతపల్లి సుబ్బారావు,హిందుస్థాన్ సుబ్బారావు,తటవర్తి బదరి తదితరులు పాల్గున్నారు.

# సహనానికి, వాస్తవాలకు కార్గిల్ విజయగాధ నిదర్శనం



భీమవరం,జులై 26 (రాయల్ జర్నలిజం): మన బలానికి, సహనానికి, వాస్తవాలకు కార్గిల్ విజయగాథ నిదర్శనమని, దేశం కోసం ప్రాణాలు పణంగా పెట్టిన సైనికులు చిరకాలం గుర్తుండిపోతారని డిఎన్నార్ కళాశాల ప్రిన్సిపాల్ జి మోజేష్ అన్నారు. శ్రీవిజ్ఞానవేదిక, డిఎన్నార్ ఎన్ సీసీ యూనిట్ ఆధ్వర్యంలో కార్గిల్ విజయ దివాస్ ర్యాలీ నిర్వహించారు. ఎన్ సీసీ మేజర్ డా ఏ వీరయ్య మాట్లాడుతూ భారతదేశ సాయుధ దళాల ధైర్యం, పరాక్రమానికి ప్రతీక విజయగాథ ఈ కార్గిల్ దివస్ అని, 1999 నాటి కార్గిల్ యుద్ధంలో మాతృభూమి కోసం ప్రాణాలు అర్పించిన జవాన్లందరికీ నివాళు లర్పిస్తున్నామని అన్నారు. నిర్వాహకులు చెరుకువాడ రంగసాయి మాట్లాడుతూ జవాన్ల వారి త్యాగం, శౌర్యం నుంచి దేశ ప్రజలు స్ఫూర్తి పొందుతారని, వారి త్యాగం మరువలేనిదన్నారు. అనంతరం ఎన్ సీసీ క్యాడెట్లతో ర్యాలీ నిర్వహించారు. కార్యక్రమంలో కళాశాల వైస్ ప్రిన్సిపాల్ వి సోమరాజు విద్యార్థులు పాల్గొన్నారు.

# తెలంగాణ ప్రజల అసలైన పండుగ బోనాలు





హైదరాబాద్,జులై 26 (రాయల్ జర్నలిజం): మాస్టర్ మైండ్ స్కూల్ ప్రిన్సిపాల్ బీ హెచ్ అన్నపూర్ణ మాట్లాడుతూ ఆషాడ మాసంలో తెలంగాణలో నివసించే హిందువుల అతిపెద్ద పండుగ బోనాలని దేవుడికి సమర్పించే నైవేద్యమే బోనాలని ఈ పండుగ తెలంగాణలో సుమారు 16 రోజులు జరుపుకుంటా రని పండుగ విశిష్టతను విద్యార్థినీ విద్యార్థులకు వివరించారు .ఈ కార్యక్రమంలో స్కూల్ చైర్మన్ రాజు రవి జోనల్ మేనేజర్ మరియు అకౌంటెంట్ అర్చన స్కూల్ ఉపాధ్యా యులు విద్యార్థిని విద్యార్థులు పాల్గొన్నారు అని ప్రిన్సిపాల్ అన్నపూర్ణ తెలిపారు

# ప్రజలకు అంటురోగాలు ప్రబలకుండా తగు చర్యలు తీసుకోవాలి

## సీపీఐ జిల్లా కార్యవర్గ సభ్యులు భూక్య విశ్వనాథ్ నాయక్



రాయల్ జర్నలిజం ( రాయచోటి ) జూలై 26 : రాయచోటి పట్టణంలో దోమలు నివారణ చర్యలు చేపట్టి ప్రజల ఆరోగ్యాన్ని కాపాడాలనీ సీపీఐ జిల్లా కార్యవర్గ సభ్యులు బుక్కే విశ్వనాథ నాయక్, లంబాడా హక్కుల పోరాట సమితి జాతీయ నాయకులు శంకర్ నాయక్ లు కలసి శుక్రవారం నాడు రాయచోటి మున్సిపల్ కమిషనర్ వాసుబాబు కి వినతిపత్రం ఇచ్చారు.ఈ సందర్భంగా సిపిఐ జిల్లా కార్యవర్గ సభ్యులు బుక్కే విశ్వనాథ్ మాట్లాడుతూ రాయచోటి మున్సిపాలిటీ పరిధిలో పట్టణ ప్రజలకు అంటురోగాలు ప్రబలకుండా తగు చర్యలు తీసుకోవాలని పట్టణవ్యాప్తంగా దోమలు విపరీతంగా ఉన్న కారణంగా పట్టణ ప్రజలు విష జ్వరాలతో ఎక్కువ మంది ఇబ్బందులు పడుతున్నారని పట్టణంలో దోమల నివారణ చర్యలు తీసుకొని అలాగే ప్రతి సాయంత్రం పట్టణమంతటా ఫాగింగ్ చేయాలని అందులో భాగంగానే పారిశుద్ధ్య పనులు మురుగునీరు నిల్వ ఉండకుండా చర్యలు తీసుకోవాలని మురికి నీటి కాలువలు ఆక్రమణలు గుర్తించి అప్రమాణాలను తొలగించి ప్రజలను ఆదుకోవాలని డిమాండ్ చేశారు.. అలాగే పట్టణ కేంద్రంలో ఉ ఒడేటువంటి చికెన్ సెంటర్లు శుభ్రత గా ఉండేటట్లు తగు చర్యలు తీసుకోవడంతోపాటు హోటల్స్ లలో కల్తీ ఆహార పదార్థాలతో నాణ్యతలేని పదార్థాలు వాడకడంతో ప్రజలు అనేకమంది అనారో గ్యాల పాలవుతున్నారని వాటిని గుర్తించి అరికట్టాలని విజ్ఞప్తి చేశారు. ఈ కార్యక్రమంలో గిరిజన నాయకులు రెడ్డి నాయక్ పాల్గొన్నారు

# మంత్రి మండిపల్లి రాంప్రసాద్ రెడ్డి చొరవత ఇందిరమ్మ కాలనీలో కొత్త బోర్



రాయల్ జర్నలిజం ( రాయచోటి ) జులై 26 : రాష్ట్ర రవాణా, క్రీడా యువజన శాఖమంత్రి మండిపల్లి రాంప్రసాద్ రెడ్డి చొరవతో33 వ వార్డు లోని ఇందిరమ్మ కాలనీ లో కొత్త బోర్ ప్రారంభోత్సవం ఏర్పాటు చేశారు.వార్డు రోజువారి పర్యటనలో భాగంగా మున్సిపల్ పరిధిలో 33 వ వార్డు ఇందిరమ్మ కాలనీ లో పర్యటించి మంత్రి సోదరుడు మండిపల్లి రాహుల్ రెడ్డి. కొలువున్న నీటి సమస్యపై మండిపల్లి రాహుల్ రెడ్డి ద్వారా మంత్రి దృష్టికి తీసుకొని వెళ్లిన స్థానికులు.వెంటనే స్పందించి బోర్ ఏర్పాటుకు ఆదేశించిన మంత్రి మండిపల్లి రామ్ ప్రసాద్ రెడ్డిమంత్రి సోదరుడు రాహుల్ కుమార్ రెడ్డి ఆధ్వర్యంలో ఇందిరమ్మ కాలనీ లో మున్సిపల్ అధికారులు బోరు నిర్మాణానికి భూమి పూజలు చేసి ప్రారంభించారు. ప్రజా సమస్యల పై మంత్రి మండిపల్లి వెంటనే స్పందించడం పట్ల ఇందిరమ్మ కాలనీవాసులు హర్షం వ్యక్తం చేశారు.

# ఇసుకను ఉచితంగా ప్రజలకు అందించడమే రాష్ట్ర ప్రభుత్వ ధ్యేయం: జిల్లా కలెక్టర్ శ్రీధర్ చామకూరి



రాయల్ జర్నలిజం ( రాయచోటి ) జూలై 26 : ఇసుకను ఉ చితంగా ప్రజలకు అందించడమే రాష్ట్ర ప్రభుత్వ ధ్యేయమని, రాష్ట్ర ప్రభుత్వ రెవెన్యూ (ఎక్సైజ్) ప్రధాన కార్యదర్శి ముఖేష్ కుమార్ మీనా పేర్కొన్నారు. శుక్రవారం సాయంత్రం రాష్ట్ర ప్రభుత్వ రెవెన్యూ (ఎక్సైజ్) ప్రధాన కార్యదర్శి ముఖేష్ కుమార్ మీనా, అన్ని జిల్లాల కలెక్టర్లతో, రాష్ట్రంలో అమలవుతున్న ఉచిత ఇసుక పాలసీపై వీడియో కాన్ఫరెన్స్ ద్వారా సమీక్ష సమావేశాన్ని నిర్వహించారు. అన్నమయ్య జిల్లా కలెక్టరేట్లోని కలెక్టర్ ఛాంబర్ నందు జిల్లా కలెక్టర్ మరియు జిల్లా జాయింట్ కలెక్టర్ ఈ సమావేశంలో పాల్గొన్నారు.ఈ సందర్భంగా ముఖేష్ కుమార్ మీనా మాట్లాడుతూ. రాష్ట్ర ప్రభుత్వం ఉచిత ఇసుక పాలసీపై ఇచ్చిన జీవో 43ను కట్టుదిట్టంగా అమలు చేయాలన్నారు. ఉచిత ఇసుకను ప్రజలకు అందించడమే లక్ష్యంగా పనిచేయాలని, వీలైనంత ఎక్కువ ఇసుక రీచ్ లను ఏర్పాటు చేసుకోవాలని జిల్లా కలెక్టర్లను ఆదేశించారు,అనంతరం జిల్లా కలెక్టర్ శ్రీధర్ చామకూరి మాట్లాడుతూ అన్నమయ్య జిల్లాలో వీలైనన్ని ఎక్కువ ఇసుక రీచ్ పాయింట్లు మరియు ఇసుక డీసిల్టేషన్ పాయింట్లు ఏర్పాటు చేయాలని జిల్లా మైనింగ్ శాఖ మరియు జిల్లా నీటిపారుదల శాఖ అధికారులను ఆదేశించారు. ఉచిత ఇసుక పాలసీ పై ప్రణాళికను రూపొందించుకోవాలని ఈ సందర్భంగా అధికారులను ఆదేశించారు.ఈ సమావేశంలో జిల్లా జాయింట్ కలెక్టర్ ఆదర్శ రాజేంద్రన్, జిల్లా మైనింగ్ శాఖ అధికారి రవిప్రసాద్, జిల్లా నీటిపారుదల శాఖ అధికారి భరత్ కుమార్, తదితరులు పాల్గొన్నారు.


# ఘనంగా కార్గిల్ దివాస్ కార్యక్రమం



రాయల్ జర్నలిజం ( బాపట్ల ) జూలై 26 :కార్గిల్ విజయ్ దివస్ సందర్భంగా శుక్రవారం పట్టణంలో రాష్ట్ర మరియు బాపట్ల జిల్లా త్రివిధ దళ మాజీసైనికులు ఘనం గా నివాళులర్పించారు. కొన్ని సంవత్సరాలుగా ఇండియా మరియు పాకిస్థాన్ సరిహద్దులలో పాకిస్థాన్ చేస్తున్న అక్రమ చొరబాట్లు కారణంగా 1999 సంవత్సరం లో సరిహద్దులలో యుద్ధవాతావరణం నెలకొల్పబడింది. పాకిస్థాన్ కు బుద్ధి చెప్పాలని జులై మాసం లో ఇండియా త్రిదళాలను సరిహద్దులలో మోహరించగా ముష్కరులను తరిమికొట్టి పాక్ అక్యూపైడ్ కాశ్మీర్ భాగంలో ఇండియా కు చెందిన రెండు పోస్టులను మన దేశపు త్రిదళాలు తిరిగి స్వాధీనం చేసుకున్నాయి. ఈ క్రమంలో సుమారు 545 మంది సైనికులు తమ ప్రాణాలను త్యాగం చేశారు. సరీగ్గా ఈ రోజున 25 సంవత్సరాలు పూర్తి ఐన సందర్భంగా దేశమంతటా అమరవీరులైన సైనికులకు ప్రభుత్వం అధికారులు సహితం ఘనం గా నివాళురర్పించారు. 26 జిల్లాలలో మాజీసైనికుల సంఘాలు అమరవీర సైనికులకు జోహార్ నినాదాలతో నివాళులర్పించారు. కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు అమరవీరులైన సైనికుల కుటుంబాలను ఆదుకోవాలని, మాజీసైనికుల సమస్యలను సత్వర పరిష్కరించాలని, ఇండియన్ ఎక్స్ సర్వీసెస్ లీగ్ ఢిల్లీ వారి రాష్ట్ర ముఖ్య కార్యదర్శి రెడ్డి శ్రీనివాస వర ప్రసాద్ కోరుతూ నిజమైన హీరోలు దేశ సైనికులే అని వర్ణించారు. రాష్ట్ర సమీకృత త్రిదళాల ముఖ్య కార్యదర్శి షేక్ కాలేషా, బాపట్ల మాజీసైనికుల సంక్షేమ సంఘం ఉపాధ్యక్షులు ఖాదర్ మస్తాన్, సంయుక్త కార్యదర్శి షేక్ ఏస్థాని కోశాధికారి వెలిచర్ల వంశీ కృష్ణ, సభ్యులు కామరాజు, డి వి ఎస్ బాబు, అంజనీ దేవి, మాజీసైనికులు తదితరులు పాల్గొన్నారు.

# ఉపాధ్యాయులు సాంకేతిక నైపుణ్యాలను పెంపొందించుకోవాలి

## ప్రధానోపాధ్యాయులు మడితాటి నరసింహారెడ్డి



రాయల్ జర్నలియం ( రాయచోటి ) 26 : మారుతున్న కాలానికి అనుగుణంగా ఉపాధ్యాయులు సాంకేతిక నైపుణ్యాలను పెంపొందించుకొని బోధన చేయడం ద్వారా విద్యార్థులకు పాఠ్యాంశాలు సులభంగా అర్థమవుతాయని ప్రధానోపాధ్యాయులు మడితాటి నరసింహారెడ్డి అన్నారు. శుక్రవారం ఉదయం సంబేపల్లి మండల కేంద్రంలోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో "శిక్షా సప్తాహ్" వారోత్సవాలలో భాగంగా సాంకేతిక నైపుణ్యాల దినోత్సవాన్ని ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ డిజిటల్ సాధనాలను ఉపయోగించి ఉపాధ్యాయులు బోధన చేయడం వల్ల విద్యార్థుల్లో పఠనం పట్ల ఆసక్తి పెరుగుతుందన్నారు. అనంతరం ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా హాజరైన స్థానిక తెలుగుదేశం నాయకులు , మాజీ సర్పంచ్ నాగేశ్వర నాయుడు మాట్లాడుతూ విద్యార్థులు బాగా చదివి మంచి ఫలితాలను సాధించాలన్నారు. కోసం ప్రభుత్వం అందించే సదుపాయాలను సద్వినియోగం చేసుకోవాలన్నారు. అనంతరం స్టూడెంట్ కిట్ లో భాగంగా ప్రభుత్వం అందించిన ఏకరూప దుస్తులను విద్యార్థులకు పంపిణీ చేశారు. పరిసరాలను పరిశుభ్రంగా ఉంచేందుకు వీలుగా 50 చెత్త బుట్టలను పాఠశాలకు అందజేశారు. ఈ కార్యక్రమంలో జిల్లా సైన్స్ అధికారి మార్ల ఓబుల్ రెడ్డి, ఉపాధ్యాయిని ఉ పాధ్యాయులు చంద్రశేఖర్, రవిశంకర్, విజయ సారథి రెడ్డి, మహబూబ్ బాషా, ఉమాదేవి, జోసెఫ్, విద్యార్థిని విద్యార్థులు పాల్గొన్నారు.

# వచ్చేసోమవారం ఆవుల యజమానులతో సమావేశం

రాయల్ జర్నలిజం ( బాపట్ల ) జూలై 26 : వచ్చే సోమవారం స్థానిక పురపాలక సంఘ కార్యాలయం లో పట్టణంలోని ఆవుల యజమానులతో నిర్వహించనున్న సమావేశానికి ఆవుల యజమానులు తప్పనిసరిగా హాజరు కావాలని బాపట్ల పురపాలక సంఘ కమీషనర్ నిర్మల్ కుమార్ ఒక ప్రకటనలో తెలిపారు. బాపట్ల పురపాలక సంఘ పరిధిలో రోడ్లపై ఆవుల సంచారము అధికముగా ఉండుటవలన రోడ్డు మీద వెళ్లు వాహనదారులకు / పాదచారులకు ఆటంకము, ప్రాణనష్టము / ప్రమాదములు మరియు పారిశుద్ధ్యమునకు ఇబ్బంది కరముగా వుండుట వలన ఆవులను పట్టణ పరిధి లోని రోడ్ల మీదకు వదిలివేయరాదని మైకు ద్వారా కరపత్రముల ద్వారా అనేక పలుమార్లు మీటింగుల ద్వారా తెలియజేయడమైనదని, ఈ కార్యాలయము నుండి ఆవుల యజమానులకు అనేక పర్యాయములు నోటీసులు జారీ చేయటం జరిగిందన్నారు. అయినప్పటికీ వారు నిర్లక్ష్యముగా వ్యవహరించడం జరిగిందని, కావున 29వ తేది అనగా సోమవారం సాయంత్రం 04.00 గం.లకు ఆవుల యజమానులతో పురపాలక సంఘ కార్యాలయము నందు మీటింగ్ ఏర్పాటు చేయడం జరిగిందన్నారు. కావున సదరు మీటింగ్ నకు బాపట్ల పట్టణ పరిధిలోని ఆవుల యజమానులు తప్పనిసరిగా హాజరు కావాలని తెలిపారు.

# రామసముద్రం గ్రామ పంచాయతీలో పారిశుద్ధ్య కార్యక్రమాలు



రాయల్ జర్నలిజం ( రామసముద్రం ) జులై 26 : పారిశుద్ధ్య కార్యక్రమంలో భాగంగా ఈనెల 22 నుంచి వచ్చే నెల 5వ తేదీ వరకు రామసముద్రం మండల కేంద్రంలోని గుంతల పేట గ్రామంలో సర్పంచ్ కవితమ్మ విజయ్ కుమార్ గౌడ్ గ్రామ పంచాయతీల నందు కాలువలు శుభ్రపరచుట,ట్యాంక్ క్లీనింగ్ చేసి బ్లీచింగ్ కలుపుట ,పైప్ లైన్ల లీకేజీ రిపేర్ చేయుట,తదితర పారిశుద్ధ్య కార్యక్రమాలను ముమ్మరంగా చేస్తున్నారు.

# సెంట్రల్ బ్యాంక్ ఆఫ్ ఇండియా నూతన బ్రాంచ్ ప్రారంభం



రాయల్ జర్నలిజం ( బాపట్ల ) జూలై 26 : సూర్యలంక రోడ్డు వివేకానంద కాలనీ అడ్డరోడ్డు వద్ద సెంట్రల్ బ్యాంక్ ఆఫ్ ఇండియా నూతన బ్రాంచ్ శాఖ ను హైదరాబాద్ జోనల్ హెడ్ ధారా సింగ్ నాయక్ ప్రారంభించారు.ఆయన మాట్లాడుతూ సెంట్రల్ బ్యాంక్ ఆఫ్ ఇండియా ఒక ప్రభుత్వ రంగ సంస్థ తమ యొక్క 5181 శాఖను శుక్రవారం ప్రారంభించామని తెలిపారు. డిపాజిట్ స్కీమ్స్, రిటైల్ లోన్స్, అగ్రికల్చరల్ లోన్స్, లోన్స్ మరియు ఇతర ప్రభుత్వ అనుబంధ స్కీమ్స్ అదనంగా బ్రాంచ్ మీ సౌకర్యం మేరకు సురక్షితమైన సేఫ్ డిపాజిట్ లాకర్స్ అందిస్తుందని తెలిపారు. ఈ సౌకర్యాన్ని పట్టణ,గ్రామ ప్రజలు ఉపయోగించుకోవాలని కోరారు. ఈ ప్రారంభోత్సవంలో ఇ. వెంకటేశ్వరరావు రీజనల్ హెడ్, శ్రీమతి ప్రసన్న రాణి అసోసియేట్ డీన్ అగ్రికల్చర్ కాలేజీ, బి.కె ప్రసాద్ చీఫ్ మేనేజర్, ఆర్ మణిమేఘలై బ్రాంచ్ మేనేజర్,ఇతర బ్యాంకు సిబ్బంది పాల్గొన్నారు.

# శుక్రవారం ప్రత్యేక పూజలు అందుకున్న అమ్మవారు



రాయల్ జర్నలిజం ( రామసముద్రం ) జూలై 26 : రామసముద్రం మండలం గుంతల పేట, గంగమ్మ మరియు శ్రీ చౌడేశ్వరి దేవి అమ్మవారికి ప్రత్యేక పూజా కార్యక్రమాలు నిర్వహించారు. తిరుమల రెడ్డి పల్లి గ్రామంలో శ్రీ మారెమ్మకి ప్రత్యేక పూజ కార్యక్రమాలు నిర్వహించి భక్తులకు దర్శన భాగ్యం కల్పిం చారు. రామసముద్రం మండల కేంద్రంలోని దుర్గలమ్మ భక్తులు ప్రత్యేక పూజ కార్యక్రమాలు నిర్వహించి ఆలయాల వద్ద భజన కార్యక్రమాలు నిర్వహించి ఆలయాల వద్ద అన్నదాన కార్యక్రమాలు నిర్వహించారు.

# దిల్‌సుఖ్ నగర్ పేలుళ్ల కేసు దోషి సయ్యద్ మక్బూల్ మృతి..



హైదరాబాద్ : 2013 దిల్‌షుక్‌నగర్ పేలుళ్ల కేసులో దోషి అయిన నిషేధిత ఉగ్రవాద సంస్థ ఇండియన్ ముజాహిదీన్ (ఐఎం)కి చెందిన సయ్యద్ మక్బూల్ అలియాస్ జుబైర్ మృతి చెందాడు. చర్లపల్లి సెంట్రల్ జైలులో చికిత్స పొందుతూ జూలై 25, గురువారం మరణించాడు. అతని వయస్సు 44 సంవత్సరాలు. మహారాష్ట్రలోని నాందేడ్‌కు చెందిన మక్బూల్ 2013లో దిల్‌సుఖ్‌నగర్ బాంబు పేలుళ్లలో దోషిగా తేలాడు. ఈ బాంబు పేలుళ్లో 18 మంది మృతి చెందారు. 130 మందికి పైగా గాయపడ్డారు. ఈ కేసులో సయ్యద్ మక్బూల్ జీవిత ఖైదును అనుభవిస్తున్నాడు. పాకిస్తాన్‌లో ఉన్న రియాజ్ భత్కల్‌తో పాటు భారతదేశంలోని ఇతర కార్యకర్తలతో సహా ఉన్నత స్థాయి ఐఎం సభ్యులతో అతనికి బలమైన సంబంధాలు ఉన్నాయని నేషనల్ ఇన్వెస్టిగేషన్ ఏజెన్సీ ఆరోపించింది. హైదరాబాద్‌ను లక్ష్యంగా చేసుకుని ఐఎం దేశవ్యాప్తంగా పలు దాడులకు పథకం వేసింది. 2013లో అరెస్టు చేయగా, 2023 అక్టోబర్‌లో ఢిల్లీ కోర్టు అతనికి జీవిత ఖైదు విధించింది. అతనికి శిక్ష ఖరారు అయిన తరువాత, తెలంగాణలోని కేసులకు సంబంధించిన శిక్షను అనుభవించడానికి నవంబర్‌లో చర్లపల్లి జైలుకు తరలించారు. ఫిబ్రవరి 21, 2013న, భారతదేశంలోని హైదరాబాద్‌లోని దిల్‌సుఖ్‌నగర్ ప్రాంతంలో రెండు బాంబు పేలుళ్లు జరిగాయి. రద్దీగా ఉండే షాపింగ్ ఏరియాలో పేలుళు జరిగాయి. ఆనంద్ టిఫిన్స్ సమీపంలో రాత్రి 7:02 గంటలకు మొదటి బాంబు పేలింది. రెండు నిమిషాల తర్వాత వెంకటాద్రి థియేటర్‌కు సమీపంలో దిల్‌సుఖ్‌నగర్ బస్టాండ్ సమీపంలో రెండో పేలుడు సంభవించింది. ఈ బాంబులను ఇనుప మేకులు, బోల్ట్‌లు, అమ్మోనియం నైట్రేట్‌తో ప్యాక్ చేసిన ఇంప్రూవైజ్డ్ ఎక్స్‌ప్లోజివ్ డివైసెస్ గా గుర్తించారు. పేలుడు జరిగిన ప్రదేశంలో పార్క్ చేసిన సైకిళ్లపై పేలుడు పదార్థాలను ఉంచినట్లు దర్యాప్తులో తేలింది. బాంబులు అమర్చినట్లు భావిస్తున్న ఐదుగురు వ్యక్తులను సీసీటీవీ ఫుటేజీలో గుర్తించి వారిని అరెస్ట్ చేశారు. యాసిన్ భత్కల్‌తో సహా ఇండియన్ ముజాహిదీన్‌లోని కీలక వ్యక్తులను అరెస్టు చేశారు. బాంబు పేలుళ్లలో ప్రధాన పాత్రదారులకు మరణశిక్ష విధించారు. 2016 డిసెంబర్‌లో పేలుళ్లకు సంబంధించిన ఇతర ఆరోపణలపై ప్రత్యేక కోర్టు భత్కల్‌తో పాటు మరో నలుగురికి మరణశిక్ష విధించింది.

# మంత్రుల పేషీల్లో ప్రత్యేక ఎగ్జిక్యూటివ్‌లు..!

అమరావతి : ఏపీ ప్రభుత్వం కీలక నిర్ణయం తీసుకుంది. తాజాగా జరిగిన మంత్రివర్గ సమావేశంలో మంత్రులకు చంద్రబాబు దిశా నిర్దేశం చేసారు. మంత్రుల పేషీల్లో సిబ్బంది నియామకానికి సంబంధించిన ప్రతిపాదనకు మంత్రి మండలి ఆమోదం తెలిపిన అంశం ప్రస్తావనకు వచ్చింది. మంత్రుల పేషీల్లో ఓఎస్డీ, పీఎస్, పీఏ పోస్టులతో పాటు కొత్తగా ఎగ్జిక్యూటివ్ అసిస్టెంట్ పేరుతో కొత్త పోస్టుని ఏర్పాటు చేయాలనే అంశంపై చర్చ జరిగింది.

**ఎగ్జిక్యూటివ్ అసిస్టెంట్ :** కేబినెట్‌లోని ప్రతి మంత్రికీ ఎంబీఏ చదివిన ఒక ఎగ్జిక్యూటివ్ అసిస్టెంట్‌ను పాలనా వ్యవహారాల్లో సహాయకారిగా నియమించాలని మంత్రివర్గం నిర్ణయించింది. మంత్రుల పేషీల్లో ఉండాల్సిన సిబ్బందికి సంబంధించిన ప్రతిపాదనలను కేబినెట్ సమావేశంలో ఆమోదించారు. కొత్త ప్రభుత్వం ఏర్పడిన తర్వాత మంత్రుల పేషీల్లో సిబ్బంది నియామకానికి మంత్రివర్గం ఆమోదం తెలపాల్సి ఉండడంతో గురువారంనాటి సమావేశంలో సంబంధిత తీర్మానాన్ని ప్రవేశపెట్టి ఆమోదించారు.

**ప్రతీ పేషీకి 8 మంది :** దీని ప్రకారం ప్రతి పేషీకి 8 మంది చొప్పున సిబ్బందిని మంజూరు చేశారు. ఇందులో ఎగ్జిక్యూటివ్ అసిస్టెంట్ పోస్టు కూడా ఉంది. గతంలో ఈ పదవి లేదు. దీనిని కాంట్రాక్టు పద్ధతిలో భర్తీ చేస్తారు. ఆయా శాఖలకు సంబంధించిన అంశాలను అధ్యయనం చేసి సూచనలు, సలహాలు ఇవ్వడం కోసం ఈ పోస్టును కొత్తగా సృష్టించారు. మంచివారిని చూసి పేషీల్లో



సిబ్బందిగా పెట్టుకోవాలని ముఖ్యమంత్రి సూచించారు. మంత్రుల కార్యాలయాల్లో ఆరోగ్యకర వాతావరణం ఉండాలని, శాఖాపరమైన అంశాలపై వెంటనే ప్రతిస్పందించే వారిని చూసి పెట్టుకుంటే ఫలితాలు బాగా ఉంటాయని సూచించారు.

**చంద్రబాబు సూచనలు :** ఇదే సమయంలో మంత్రులకు చంద్రబాబు కీలక సూచనలు చేసారు. హంగు, ఆర్భాటాలు వద్దని, మనం చేసే పనుల వల్లే మనకు గుర్తింపు రావాలని సీఎం అన్నారు. ఏ అంశంలోనూ మితిమీరిన పెత్తనం వద్దని తేల్చిచెప్పారు. పరిపాలన ప్రక్రియలో మనం భాగస్వాములమే తప్ప సర్వం మనమే అన్నట్లుగా ఉండకూడదని సూచించారు. పింఛన్ల పంపిణీలో మంత్రులు విధిగా పాల్గొనాలి ఆదేశించారు. ఫలానా వాళ్లు మనకు ఓటు వేయలేదు కాబట్టి, పింఛను ఆపేస్తామనడం వంటివి చేయవద్దని దిశానిర్దేశం చేశారు.

# కవితకు మరోసారి నిరాశే.. జ్యుడీషియల్ కస్టడీ పొడిగింపు..



హైదరాబాద్ : మద్యం కుంభకోణంలో అరెస్ట్ అయిన ఎమ్మెల్సీ కవిత ఇప్పట్లో బయటకు వచ్చే సూచనలు కనిపించడం లేదు. ఈడీ, సీబీఐ వద్ద బలమైన సాక్ష్యాలు ఉండడంతో కవిత బెయిల్ పిటిషన్లు తిరస్కరణకు గురవుతున్నాయని. తాజాగా ఢిల్లీ రౌస్ అవెన్యూ కోర్టు ఎమ్మెల్సీ కవిత జ్యుడీషియల్ కస్టడీని పొడిగిస్తూ మరోసారి ఉత్తర్వులు జారీ ఇచ్చింది. ఇదే కేసులో అరెస్టైన ఢిల్లీ సీఎం అర్వింద్ కేజ్రీవాల్‌తో సహా మాజీ డిప్యూటీ సీఎం మనీశ్ సిసోడియా జ్యుడీషియల్ కస్టడీని సైతం పొడిగించింది. రౌస్ అవెన్యూ కోర్టు ఎన్‌ఫోర్స్‌మెంట్ డైరెక్టరేట్ దాఖలు చేసిన మనీ లాండరింగ్ కేసులో వారికి ఈ నెల 31 వరకు రిమాండ్‌ను పొడిగించింది. మరోవైపు సీబీఐ పిటిషన్ దాఖలు చేసిన కేసులో వాదనలు విన్న కోర్టు ఆగస్టు 8 వరకు రిమాండ్ పొడిగిస్తూ గురువారం ఉత్తర్వులు జారీ చేసింది. తీహార్ జైలు నుంచి వీడియో కాన్ఫరెన్స్ ద్వారా కేజ్రీవాల్, మనీశ్ సిసోడియా, కవితను జైలు అధికారులు కోర్టు ఎదుట హాజరుపరిచారు. సీబీఐ కేసులో డీఫాల్ట్ బెయిల్ ఇవ్వాలని కోరుతూ కవిత వేసిన పిటిషన్ పై జులై 22న రౌస్ అవెన్యూ కోర్టు విచారణ చేపట్టింది. తదుపరి విచారణను ఆగస్టు 5కి వాయిదా వేసింది. విచారణలో భాగంగా కవితపై సీబీఐ వేసిన ఛార్జిషీట్‌ను కోర్టు పరిగణనలోకి తీసుకుంది. జులై 26న కవితను వర్చువల్‌గా కోర్టులో హాజరుపర్చాలని సీబీఐని ఆదేశించగా ఈ రోజు కవితను హాజరు పరిచారు. కవిత సహా మరో నలుగురి పాత్రపై జూన్ 7న సీబీఐ ఛార్జిషీట్ దాఖలు చేసింది. కాగా కేసీఆర్ మొదటి సారిగా కవిత అరెస్ట్ పై గురువారం స్పందించారు. కుట్ర చేసి తన కూతురిని అరెస్ట్ చేశారని.. దీనిపై సరైన సమయంలో స్పందిస్తా అని పేర్కొన్నారు. మరోవైపు మీ కూతురు తప్పు చేయకపోతే ఇన్ని రోజులు జైలులో ఎందుకుంటుందని బీజేపీ, కాంగ్రెస్ నేతలు ప్రశ్నిస్తున్నారు. కాగా ఎమ్మెల్సీ కవిత జైలుకు వెళ్లి 100 రోజులు దాటిపోయింది. కొద్ది రోజుల క్రితం ఆమె స్వల్ప అస్వస్థకు గురైతే ఆస్పత్రిలో చికిత్స చేయించి జైలుకు తరలించారు.

# వ్యభిచార గృహానికి రక్షణ కోరుతూ పిటిషన్.. కోర్టు ఏం చేసిందంటే..

చెన్నై : హైకోర్టులో ఆశ్చర్యకర పిటిషన్ దాఖలు అయ్యింది. ప్రాక్టీస్ చేస్తున్న న్యాయవాది అని చెప్పుకొనే ఓ వ్యక్తి తమిళనాడులో వ్యభిచార గృహం నడుపుతున్నందుకు భద్రత కల్పించాలని పిటిషన్ దాఖలు చేశాడు. ఈ పిటిషన్‌పై కోర్టు ఆగ్రహం వ్యక్తం చేసింది. సదురు పిటిషన్ దారుకి జరిమానా విధించింది. కన్యాకుమారిలోని నాగర్‌కోయిల్‌లో పిటిషనర్ వ్యభిచార గృహాన్ని నడుపుతున్నాడు. ఈ క్రమంలోనే పోలీసులు ఈ విషయం తెలుసుకుని కేసు నమోదు చేశారు. ఈ ఎఫ్ఐఆర్‌ను రద్దు చేయాలని అతను హైకోర్టును ఆశ్రయించాడు. అంతేకాదు.. వ్యభిచార గృహాన్ని నడుపుతున్న తమకు భద్రత కల్పించాలని పిటిషన్‌లో పేర్కొన్నాడు. తాను ట్రస్టును నడుపుతున్నానని, ఇందులో పెద్దల మధ్య అంగీకార సెక్స్‌పై కౌన్సెలింగ్, 18 ఏళ్లు పైబడిన వారికి ఆయిల్ బాత్ వంటి సేవలు అందిస్తున్నట్లు పిటిషన్‌దారుడు పేర్కొన్నాడు. వ్యభిచార గృహం నిర్వహణలో పోలీసుల జోక్యాన్ని ఆపాలని ఆదేశించాలని కోర్టును కోరాడు. పిటిషన్‌ను పరిశీలించిన హైకోర్టు ధర్మాసనం దాన్ని తిరస్కరించింది. బుద్ధదేవ్ కేసులో సుప్రీంకోర్టు నిర్ణయాన్ని తప్పుడు



సందర్భంలో మురుగన్ అర్థం చేసుకున్నారని తెలిపింది. బుద్ధదేవ్ కేసు కింద సెక్స్ వర్కర్ల అక్రమ రవాణా, పునరావాసం నిరోధానికి సుప్రీం కోర్టు హామీ ఇచ్చిందని హైకోర్టు పేర్కొంది. ప్రసిద్ధ న్యాయ కళాశాలల గ్రాడ్యుయేట్‌లకు మాత్రమే సభ్యత్వం ఇచ్చేలా బార్ కౌన్సిల్‌ను కోరింది. అలాగే పిటిషనర్‌కు రూ.10,000 జరిమానా కూడా విధించింది చెన్నై హైకోర్టు.

# ఏపీ మొత్తం అప్పు రూ. 13 లక్షల కోట్ల పైనే !



అమరావతి : ఏపీ ఆర్థిక పరిస్థితిని తేల్చడానికి చంద్రబాబు ప్రభుత్వం కిందా మీదా పడింది. చివరికి అప్పును రూ. 13 లక్షల కోట్లకుపైగానే ఉన్నట్లుగా గుర్తించారు. ఇందులో లక్షన్నర కోట్ల మేర పెండింగ్ బిల్లులు ఉననాయి. ఆర్థిక పరిస్థితిపై శ్వేతపత్రాన్ని చంద్రబాబు అసెంబ్లీలో ప్రకటించనున్నారు. అంతర్జాతీయ, జాతీయ సంస్థల రుణాలు కాకుండా 2019 మార్చి నాటికి 3.75 లక్షల కోట్ల వరకు రుణం ఉండగా, ఇప్పుడు ఆ రుణం 9.82 లక్షల కోట్లు దాటిపోయింది. ఇందులో కార్పొరేషన్ల ద్వారా చేసిన అప్పులే 2.48 లక్షల కోట్లు ఉన్నట్లు తెలుస్తోంది. పలు ప్రభుత్వ పథకాల కోసం రిజర్వ్ బ్యాంకు, జైకా, ఆసియన్ డెవలప్‌మెరట్ బ్యాంకు, హడ్కో, నబార్డ్ వంటి సంస్థల నుంచి తీసుకున్న రుణాలు మరో మూడు నుంచి నాలుగు లక్షల కోట్ల వరకూ ఉంటాయి. మొత్తం రుణం 13 నుంచి 14 లక్షల కోట్ల వరకు చేరుకుంటుందని ప్రకటిం చే అవకాశం ఉంది. ఈ రుణాల్లో అత్యధిక కాస్త ఆలస్యంగా చెల్లిం పులు చేయవచ్చు. కేంద్రం కొంత మొత్తం చెల్లిస్తుంది. అయితే ఇంత భారీగా తెచ్చిన అప్పులు ఎలా ఖర్చు పెట్టారన్నది ప్రభుత్వం ప్రకటించనుంది. 2014 నుంచి 2019 మధ్య కాలంలో జరిగిన అభివృద్ధి, ఆ తరువాత 2019 నుంచి 2024 మధ్యలో నెలకొన్న సంక్షోభాన్ని చంద్రబాబు వివరించనున్నారు. అప్పుల కోసం ℅% ప్రతి ప్రభుత్వ ఆస్తిని తాకట్టు పెట్టారు. ఆ తాకట్టు పెట్టిన ఆస్తుల వివరాలతో పాటు అప్పులు తెచ్చి ఆ డబ్బులు ఏం చేశారన్నది కూడా చంద్రబాబు వివరించనున్నారు. ప్రజా ధనాన్ని సొంత ధనం లా వాడుకున్న వైనాన్ని చంద్రబాబు స్పష్టంగా వెల్లడించే అవకాశం ఉంది.

# తెలుగు రాష్ట్రాల మధ్య పలు రైళ్లు రద్దు.. లిస్ట్ ఇదే..

అమరావతి : తెలుగు రాష్ట్రాలతో పాటు ఇతర ప్రాంతాలకు వెళ్లే రైలు ప్రయాణికులకు దక్షిణ మధ్య రైల్వే బ్యాడ్ న్యూస్ చెప్పింది. పలు రైళ్లను తాత్కాలికంగా రద్దు చేస్తున్నట్లు ప్రకటించింది. నిర్మాణం, నిర్వహణ పనుల కారణంగా, సికింద్రాబాద్-పుణె మధ్య నడుస్తున్న శతాబ్ది, గోల్కొండ మరియు శాతవాహన ఎక్స్‌ప్రెస్‌లతో సహా మరికొన్ని రైళ్లను రద్దు చేస్తున్నట్లు ప్రకటించారు. సెంట్రల్ రైల్వే జోన్ పరిధిలోని డౌండ్ రూట్ తో పాటు దక్షిణ మధ్య రైల్వే విజయవాడ డివిజన్ లో మూడో రైలు లైను పనుల వల్ల రైలు రాకపోకలకు కూడా అంతరాయం కలుగుతుందని తెలిపారు. రద్దయిన రైళ్ల వివరాలను అధికారులు వెల్లడించారు. హైదరాబాద్-షాలిమార్ ఈస్ట్ కోస్ట్ ఎక్స్‌ప్రెస్ (రైలు నంబర్ 18046), సికింద్రాబాద్-తిరుపతి మధ్య పద్మావతి, సికింద్రాబాద్-విశాఖపట్నం మధ్య గోదావరి, సికింద్రాబాద్-గూడూరు మధ్య సింహపురి, ఆదిలాబాద్-తిరుపతి మధ్య కృష్ణా ఎక్స్‌ప్రెస్‌లను దారి మళ్లించినట్లు దక్షిణ మధ్య రైల్వే అధికారులు వెల్లడించారు.

**రద్దు చేయబడిన రైళ్లు లిస్ట్ ఇదే..**

- జూలై 30: సికింద్రాబాద్-ముంబయి మధ్య నడిచే ఎక్స్‌ప్రెస్ (రైలు నంబర్ 12220)ను రద్దు చేశారు.
- జూలై 31: ముంబై-సికింద్రాబాద్ ఏసీ ఎక్స్‌ప్రెస్ రైలు (12219)ను రద్దు చేశారు.
- జూలై 29, 31 ఆగస్టు 1 తేదీల్లో : పూణే-సికింద్రాబాద్ శతాబ్ది ఎక్స్‌ప్రెస్ రైలు (నెం. 12205) రద్దు చేశారు.
- జూలై 29, 31 తేదీల్లో : సికింద్రాబాద్-పూణే శతాబ్ది




ఎక్స్‌ప్రెస్ రైలు (12206) రద్దు చేయబడింది.
- జూలై 31న : నిజామాబాద్-పుణె మధ్య నడిచే ఎక్స్‌ప్రెస్ రైలు (11410)ను రద్దు చేశారు.
- ఆగస్టు 5 నుంచి 10 వరకు : సికింద్రాబాద్-విజయవాడ (ట్రైన్ నంబర్ 12714), విజయవాడ-సికింద్రాబాద్ (ట్రైన్ నంబర్ 12713) శాతవాహన ఎక్స్‌ప్రెస్ రైలు .. గుంటూరు-సికింద్రాబాద్ (ట్రైన్ నంబర్. 17201), సికింద్రాబాద్-గుంటూరు (ట్రైన్ నంబర్ 17202) రద్దు చేశారు.
- ఆగస్టు 5 నుంచి 10 వ తేదీ వరకు : డోర్నకల్-విజయవాడ (ట్రైన్ నంబర్. 07755), విజయవాడ-డోర్నకల్ (ట్రైన్ నంబర్. 07756), విజయవాడ-భద్రాచలం రోడ్ (ట్రైన్ నంబర్. 07979), భద్రాచలం రోడ్-విజయవాడ (ట్రైన్ నంబర్. 07278) రైళ్లు రద్దు చేయబడ్డాయి.

# నల్లగొండ జిల్లాలో తీవ్ర విషాదం.. అస్సాంలో అనారోగ్యంతో జవాన్ మృతి



హాలియా: దేశానికి సేవ చేయాలన్న సంకల్పంతో ఆర్మీలో చేరి ఓ జవాన్ అనారోగ్యంతో ప్రాణాలు విడిచిన ఘటన అస్సాం రాష్ట్రంలో చోటుచేసుకుంది. వివరాల్లోకి వెళితే.. నల్లగొండ జిల్లా అనుముల మండలంలోని మదారిగూడెం గ్రామానికి చెందిన ఈరేటి యాదయ్య పార్వతమ్మ మూడో సంతానమే ఈరేటి మహేష్ (24). అయితే, ఇటీవల కేంద్ర ప్రభుత్వం ప్రవేశపెట్టిన అగ్నిపథ్ పథకంలో భాగంగా 2022లో సూర్యాపేటలో జరిగిన సెలక్షన్లలో మహేష్ ఎంపికయ్యారు. కాగా, గత రెండేళ్లుగా అస్సాంలోని దబీర్‌ఘట్ ప్రాంతంలో సైనిక భద్రత దళాల్లో విధులు నిర్వర్తిస్తున్నాడు. కాగా ఈనెల 9న మహేష్‌కు తీవ్రమైన జ్వరంతో ఛాతిలో నొప్పి వచ్చి తీవ్ర అస్వస్థకు గురయ్యారు. దీంతో అధికారులు స్థానికంగా ఉన్న సైనిక ఆసుపత్రికి తరలించగా అక్కడ వారం రోజుల పాటు చికిత్స అందజేశారు. పరిస్థితి విషమించడంతో ఓ ప్రైవేట్ ఆసుపత్రికి తరలించారు. మహేష్ ఛాతిలో నొప్పి అధికంగా ఉందని చెప్పడంతో వైద్యులు తీవ్రంగా శ్రమించినప్పటికీ ఫలితం లేకపోయింది. గురువారం రాత్రి మహేస్ చికిత్స పొందుతూ మృతి చెందారు. మహేష్ మృతదేహాన్ని సైనిక లాంఛనాల ప్రకారం ప్రత్యేక హెలికాప్టర్ ఇవాళ సికింద్రాబాద్‌కు తీసుకురానున్నట్లుగా తెలుస్తోంది.

**కుటుంబంలో ఇద్దరూ సైనికులే..**

విధి నిర్వహణలో మృతి చెందిన ఈరేటి మహేష్ తండ్రి యాదయ్యకు ముగ్గురు సంతానం కాగా రెండో కుమారుడు ఈరేటి నరేష్ గత 2019 సంవత్సరంలో మిలటరీలో చేరాడు. నరేష్ జమ్ము కాశ్మీర్‌లోని మహర్‌లో భద్రత దళాల్లో విధులు నిర్వర్తిస్తున్నాడు. అన్న సైనికుడు కావడంతో తాను కూడా దేశానికి సేవ చేస్తానని మహేష్ 2022 సంవత్సరంలో అగ్నిపథ్ పథకంలో భాగంగా ఉద్యోగం సాధించాడు.

**మదారిగూడెంలో విషాద ఛాయలు**

గ్రామానికి చెందిన ఈరేటి మహేష్ ఆర్మీలో పనిచేస్తూ మృతి చెందడం పట్ల గ్రామంలో ఒక్కసారిగా విషాద ఛాయలు అలముకున్నాయి. విషయం తెలుసుకున్న గ్రామస్తులు పెద్ద ఎత్తున మహేష్ ఇంటి వెళ్లి కుటుంబ సభ్యులను ఓదార్చుతున్నారు. దేశ భద్రత కోసం ప్రాణాలను సైతం లెక్క చేయకుండా బాధ్యతలు నిర్వహించిన మహేష్ తమ గ్రామానికి ఎంతో గర్వ కారణమని గ్రామస్థులు పేర్కొన్నారు. కుమారుడి అకాల మృతితో మహేష్ తల్లి పార్వతమ్మ గుండెలు అవిసేలా రోదిస్తుండటం అక్కడున్న వారిని కంటతడి పెట్టిస్తోంది.

# అమ్మాయిలకు గుడ్ న్యూస్..నెలసరి సెలవులు విధానం అమలు!

అమరావతి : ఆడవారు ఎంతో ఇబ్బందికర పరిస్థితులు ఎదుర్కొనే అంశాల్లో నెలసరి ఒకటి. ఈ సమయంలో వారు ఎంతో ఇబ్బందులకు గురవుతుంటారు. ఇక ఉద్యోగం, చదువునే ఆడవాళ్ల పరిస్థితి అయితే మరీ దారుణంగా ఉంటుంది. ఈ క్రమంలోనే వారికి నెలసరి సమయంలో సెలవులు విషయంలో అనేక కీలక పరిణామాలు చోటుచేసుకున్నాయి. ఇదే సమయంలో తాజాగా ఓ యూనివర్సిటీ.. అక్కడివిద్యార్థినులకు ఓ శుభవార్త చెప్పింది. ఆ విశ్వవిద్యాలయం తీసుకున్న నిర్ణయంతో అమ్మాయిలకు భారీ ఉపశమనం కలగనుంది. మరి.. న్యూస్ ఏమిటో ఇప్పుడు చూద్దాం. ఛత్తీస్ గడ్ లోని హిదయతుల్లా జాతీయ న్యాయ విశ్వవిద్యాలయం చాలా ప్రాముఖ్యత కలిగింది. ఇక్కడ వందల మంది విద్యార్థులు లా విద్యను అభ్యసిస్తున్నారు. ఇది ఇలా ఉంటే.. ఇక్కడ చదివే విద్యార్థినులకు హెచ్ ఎల్ యూ ఓ కీలక విషయం చెప్పింది. ఈ యూనివర్శిటీ విద్యార్థినులకు పీరియడ్స్ లీవ్ విధానాన్ని అములులోకి తెచ్చింది. వచ్చే నెల నుంచి యూనివర్శిటీలో దీనిని అమలు చేస్తున్నట్లు పేర్కొంది. హిదయతుల్లా యూనివర్శిటీలో చేపట్టిన హెల్త్ షీల్డ్ అనే కార్యక్రమంలో భాగంగానే ఈ సెలవు విధానం అమలులోకి తెచ్చినట్లు యూనివర్శిటీ వర్గాలు తెలిపాయి. ఈ సందర్భంగా యూనివర్సిటీ ఉపకులపతి ప్రొఫెసర్ వీ.సీ. వివేకానందన్ కీలక అంశాలను ప్రస్తావించారు. విద్యార్థినుల ప్రత్యేక అవసరాలను దృష్టిలో ఉంచుకుని నెలసరి సెలవుల విధాన్ని అమలు చేయడం ప్రశంసించదగ్గ విషయమని ఆయన అన్నారు. ఈ నిర్ణయానికి మద్దతిచ్చినందుకు అకాడమిక్ కౌన్సిల్ కు కృతజ్ఞతలు తెలియజేస్తున్నారు. ఇంకా యూనివర్శిటీ ప్రతినిధి మాట్లాడుతూ.. ఈ కొత్త విధానంలో ఇక్కడ చదివే అమ్మాయిలు నెలలో ఒక రోజు



పీరియడ్స్ సెలవు తీసుకోవచ్చని తెలిపారు. అలానే రాబోయే రోజుల్లో పరీక్షా రోజుల్లో కూడా ఇటువంటి ప్రత్యేక సెలవులు మంజూరు చేసే అంశాన్ని పరిశీలిస్తున్నామని ఆయన తెలిపారు. క్రమరహిత నెలసరి సింద్రోమ్, లేదా పాలిసిస్టిక్ ఓవరీ సింద్రోమ్ వంటి రుగ్మతలు ఉన్న అమ్మాయిలు ఒక సెమిస్టర్ లో ఆరు రోజుల వరకూ సెలవులు తీసుకోవచ్చాని యూనివర్శిటి ప్రతినిధులు అన్నారు. గతంలో 2023లో జనవరిలో కేరళలోని కొచ్చిన్ యూనివర్శిటీ ఆఫ్ సైన్స్ అండ్ టెక్నాలజీ దేశంలోనే మొట్టమొదటి సారి నెలసరి సెలవుల విధానాన్ని ప్రారంభించింది. ఈ సందర్భంలో సీఎం పినరయి విజయన్ ట్వీట్ చేస్తూ.. 'రుతుస్రావం సెలవుల నిర్ణయంతో కేరళ మరోసారి దేశానికి ఆదర్శంగా నిలిచింది' అని తెలిపారు. అనంతరం వివిధ రాష్ట్రాల్లో ఫేమస్ యూనిర్శిటీలు కూడా ఈ విధమైన సెలవు విధానాన్ని ప్రారంభించాయి. మరి.. తాజాగా హిదయతుల్లా లా యూనివర్శిటీ తీసుకున్న ఈ నిర్ణయంపై మీ అభిప్రాయాలను కామెంట్స్ రూపంలో తెలియజేయండి.

రాయల్ జర్నలిజం
ద్విభాషా దినపత్రిక
ROYAL JOURNALISM

# అమరావతిలో మరోసారి లాండ్ పూలింగ్ - లక్ష్యం ఖరారు..!

అమరావతి: నిర్మాణం పైన అడుగులు పడుతున్నాయి. కొత్త ప్రభుత్వం కొలువు తీరిన తరువాత అమరావతి లో మళ్లీ కదలిక వచ్చింది. కేంద్రం సైతం అమరావతికి రూ 15 వేల కోట్ల రుణం ఇప్పిస్తామని బడ్జెట్ లో ప్రకటించింది.గతంలో అఖరారు చేసిన మాస్టర్ ప్లాన్ కు అనుగుణంగానే నిర్మాణాలు జరగనున్నాయి. కోర్టు కేసుల పరిష్కారం పైన కసరత్తు జరుగుతోంది. ఇదే సమయంలో అమరావతిలో లాండ్ పూలింగ్ మరో సారి నిర్వహించేందుకు నిర్ణయం జరిగింది.రాజధాని మాస్టర్‌ప్లాను పునరుద్ధరణ దిశగా సిఆర్‌డిఏ అడుగులు వేస్తోంది. దీనిలో భాగంగా పూలింగులో ఇవ్వగా మిగిలిన భూమిని రైతుల నుండి సేకరణ పద్ధతిలో తీసుకునేందుకు సిద్ధమైంది. ఎవరైనా రైతులు ముందుకొచ్చి పూలింగు పద్ధతిలో భూములిస్తే తీసుకోవాలనీ నిర్ణయించింది. దీనికి సంబంధించి అంతర్గత ప్రక్రియను మొదలుపెట్టింది. రాజధాని అమరావతి పరిధిలో పూలింగు ప్రక్రియ ముగిసే నాటికి 4,800 ఎకరాల భూమిని రైతులు ప్రభుత్వానికి ఇవ్వలేదు. దీనిపై అప్పటి ప్రభుత్వం 2015 చివర్లో భూసేకరణ నోటిఫికేషన్ ఇచ్చింది. అనంతరం కొంతమంది రైతులు భూములు పూలింగు పద్ధతిలో సిఆర్‌డిఏకు ఇచ్చేశారు. 2016 చివరి నాటికి 2,200 ఎకరాలు మాత్రమే పెండింగ్‌లో ఉంది.

# గంట గంటకూ టెన్షన్ పెడుతున్న జూరాల



హైదరాబాద్ : గద్వాల జిల్లాకే గర్వకారణమైన జూరాల ప్రాజెక్టు పరవళ్లు తొక్కుతోంది. పూర్తి స్థాయి నీటి మట్టం చేరడంతో ప్రాజెక్టు జలకళను సంతరించుకుంది.ఎగువ కురుస్తున్న వర్షాలతో పాటు పైనున్న ప్రాజెక్టుల గేట్లు ఎత్తివేయడంతో జూరాల ప్రమాదకర స్థాయికి చేరుకుంది. ముందు జాగ్రత్త చర్యగా గురువారం ఉదయం ప్రాజెక్టు అధికారులు 46 గేట్లను ఎత్తివేశారు. జూరాల పూర్తి స్థాయి నీటిమట్టం మూడు వేల నూట పద్దెనిమిది పాయింట్ యాభై ఒక్క మీటర్లు కాగా..ప్రస్తుతానికి అక్కడ మూడు వందల పదహారు మీటర్ల స్థాయికి చేరుకుంది. ఎగువన ఉన్న మహారాష్ట్ర అల్మెట్టి డ్యామ్ నుంచి రెండు లక్షల క్యూసెక్కుల నీటిని దిగువకు వదులుతున్నారు. జూరాల పరిసర ప్రాంత గ్రామస్తులను అధికారులు ఎప్పటికప్పుడు అప్రమత్తం చేస్తున్నారు. నెట్టెంపాడు,భీమా ప్రాజెక్టులకు నీటిని లిఫ్ట్ ల ద్వారా ఎత్తిపోస్తున్నారు.జూరాల దిగువన ఉన్న భీమా ప్రాజెక్టు ద్వారా మొత్తం కోటి తొమ్మిది లక్షల ఎకరాలకు నీరందనుంది. అలాగే కల్వకుర్తి లిఫ్టింగ్ ద్వారా మూడు కోట్లకు పైగా ఎకరాలకు నీరు అందనుంది. దీంతో పరిసర ప్రాంతాల రైతులు వరినాట్లకు సిద్ధం అవుతున్నారు. ఆరు తడి పంటలను ప్రోత్సహించాలని అధికారులు రైతులకు సూచనలిస్తున్నారు. అయితే దండిగా వర్షాలు వానలు వచ్చినా తగినంత నీటి సామర్థ్యపు నిల్వలు లేకపోవడం దురదృష్టకరం. ప్రతి ఏడాది వర్షాకాల ఆరంభంలోనే జూరాలకు ఎగువనుంచి వరద నీరు వచ్చి చేరుతుంది. అయితే ప్రాజెక్టులో పూడిక తీత పనులు లేక తగినంత నీటిని నిల్వ చేయలేకపోతున్నారు అధికారులు. కేవలం పదేళ్లకొకసారి మాత్రమే పూడిక తీత పనులు చేపట్టడంతో నీటిని ఎక్కువగా నిల్వ చేయలేకపోతున్నామని ఇరిగేషన్ అధికారులు చెబుతున్నారు. పూర్తి స్థాయి నీటి నిల్వలు లేక రెండో పంట వేయలేకపోతున్నామని రైతులు ఆందోళన వ్యక్తం చేస్తున్నారు.

# నరసాపురం మచిలీపట్నం ప్రజలకు శుభవార్త!



అమరావతి : ఆంధ్రప్రదేశ్ రాష్ట్రానికి మోడీ సర్కార్ శుభవార్త చెప్పింది. బ్రిటిష్ కాలం నుంచి ప్రతిపాదనలకే పరిమితమైన నరసాపురం మచిలీపట్నం మధ్య రైల్వే లైన్ ఏర్పాటుకు పచ్చ జెండా ఊపింది.నరసాపురం మచిలీపట్నం మధ్య రైల్వే లైన్ కోసం సర్వే చేయాలని నిర్ణయం తీసుకుంది. ఇటీవల కేంద్రం ప్రవేశపెట్టిన బడ్జెట్లో ఈ ప్రతిపాదనలు రావడంతో నరసాపురం మచిలీపట్నం మధ్య కొత్త రైల్వే లైన్ పైన కోస్తా తీరప్రాంత ప్రజలు సంతోషం వ్యక్తం చేస్తున్నారు.

**కోటిపల్లి రైల్వే లైన్.. నరసాపురం జంక్షన్**

ఇప్పటికే నరసాపురం నుంచి భీమవరం మీదుగా నిడదవోలు, విజయవాడ, గుంటూరు, నాగర్ సోల్, బెంగళూరు, హుబ్లీ, ధర్మవరం, లింగంపల్లి, హైదరాబాద్ కు రైళ్ల రాకపోకలు సాగుతున్నాయి. ఇదిలా ఉంటే ఫిబ్రవరిలో 300 కోట్ల నిధులను కోటిపల్లి నరసాపురం రైల్వే లైన్ పనులకు కేటాయించారు. ఈ పనులు పూర్తి అయితే నరసాపురం జంక్షన్ గా మారుతుంది.

**బ్రిటీష్ కాలం నుండి నరసాపురం మచిలీపట్నం రైల్వే లైన్ ప్రతిపాదన**

ఇక తాజాగా కేంద్రం నరసాపురం మచిలీపట్నం మార్గాన్ని రైల్వే రూట్ లో కలపాలని నిర్ణయం తీసుకోవడంతో, కోస్తాతీరం వెంబడి రైలు మార్గం ఏర్పడుతుందని అభిప్రాయం స్థానిక ప్రజల్లో ఉంది. బ్రిటిష్ కాలం నుండి మచిలీపట్నం నరసాపురం మార్గాన్ని రైల్వే రూట్ లో కలపాలని ప్రతిపాదన ఉన్నప్పటికీ దీనికి భారీగా వ్యయమవుతుందని, 69కిలోమీటర్ల మేర కొత్తలైన్ కు పలుచోట్ల వంతెనలు కట్టాల్సి ఉంటుందని ఈ ప్రపోజల్ ప్రతీసారి పెండింగ్ పడుతూ వచ్చింది.

**నరసాపురం రైల్వే లైన్ పై కోనసీమ వాసుల హర్షం**

ప్రస్తుతం ఎవరైనా రైల్లో మచిలీపట్నం వెళ్లాలంటే గుడివాడ వెళ్లి అక్కడ నుంచి రైలు మారాలి. అదే నరసాపురం నుంచి మచిలీపట్నం పూర్తయితే మొగల్తూరు, బంటుపల్లి మీదుగా ప్రయాణం చేయవచ్చు, ఇక ఈ క్రమంలో తాజాగా మచిలీపట్నం నరసాపురం రైల్వే లైన్ పై కేంద్రం దృష్టిసారించడంతో పశ్చిమగోదావరి, ఏలూరు, కృష్ణా జిల్లా వాసులు హర్షం వ్యక్తం చేస్తున్నారు.

**నరసాపురం మచిలీపట్నం రైల్వే లైన్ పనులకు సర్వే**


కోటిపల్లి రైల్వే లైన్ కారణంగా కాకినాడ నుంచి నరసాపురం వరకు రైలు మార్గం ఏర్పడింది. ఇప్పుడు నరసాపురం మచిలీపట్నం కూడా రైలు మార్గం ఏర్పడితే కోస్తా సముద్ర తీరం వెంబడి మొత్తం రైలు కూత వినిపించనుంది. ఇటీవల కేంద్ర ప్రభుత్వం ప్రవేశపెట్టిన రైల్వే బడ్జెట్ లో సర్వే పనులు చేపడుతున్నట్టు రైల్వే మంత్రి అశ్విని వైష్ణవ్ ప్రకటించారు. ఇక ఇదే కనక పూర్తి అయితే నరసాపురం పెద్ద జంక్షన్ కావడం మాత్రమే కాకుండా కోస్తా తీర ప్రాంత ప్రజలకు అన్ని విధాలుగా లాభం జరుగుతుంది.

# భారత్‌కు అండగా ఉండాలంటే.. పాక్‌కు సహాయాన్ని నిషేధించాలి: అమెరికా కాంగ్రెస్‌లో బిల్లు



న్యూఢిల్లీ : భారత్‌తో సైనిక సహకారాన్ని మరింత పెంచుకోవాలని అమెరికన్ కాంగ్రెస్‌లో కీలక సభ్యుడు మార్కో రుబియో గురువారం బిల్లు ప్రవేశ పెట్టారు.అమెరికా మిత్రదేశాలైన జపాన్, ఇజ్రాయెల్, దక్షిణ కొరియా, నాటో కూటమితో సమానంగా భారత్‌ను చూడాల్సిన అవసరం ఉందన్నారు. సాంకేతికత బదిలీ, ఆయుధాల సహకారంలో భారత్‌కు అండగా ఉండాల్సిన అవసరం ఉందని బిల్లులో ఆయన ప్రతిపాదించారు. భారతదేశ ప్రాదేశిక సమగ్రతకు ఉగ్రవాద ముప్పు పొంచి ఉంది.. ఇందులో నిజం ఉందని తేలితే పాకిస్థాన్‌కు భద్రతా సహాయాన్ని నిషేధించాల్సిన అవసరం ఉందని మార్కో రుబియో స్పష్టం చేసింది.అయితే, మరోవైపు ఇండో– పసిఫిక్ ప్రాంతంలో చైనా దురాక్రమణ వైఖరిని అనుసరిస్తోందని అమెరికా కాంగ్రెస్ లో ప్రవేశ పెట్టిన బిల్లు స్పష్టం చేస్తుంది. ఆ ప్రాంతంలో అమెరికా మిత్రదేశాల సార్వభౌమత్వానికి చైనా సవాల్ చేస్తుందని మార్కో రుబియో ఆందోళన వ్యక్తం చేశారు. ఈ నేపథ్యంలో డ్రాగన్ కంట్రీని అడ్డుకోవాలంటే భారత్‌తో మంచి సంబంధాలను కొనసాగించాల్సిన అవసరం ఉందని వెల్లడించారు. ఇక, అమెరికాలో నవంబర్ లో ఎన్నికలు జరగనున్నాయి. డెమోక్రాట్లు, రిపబ్లికన్ల మధ్య తీవ్ర పోటీ కొనసాగుతుంది. ఈ తరుణంలో బిల్లు గట్టెక్కడం కష్టమని నిపుణులు చెప్పుకొస్తున్నారు. భారత్‌తో సంబంధాల విషయంలో ఇరు పార్టీలూ సానుకూలంగా ఉన్నాయని పేర్కొన్నారు. ఎన్నికల తర్వాత కొలువుదీరే కొత్త ప్రభుత్వంలో ఈ బిల్లు చట్టరూపం దాల్చే ఛాన్స్ ఉంది అని నిపుణులు అంటున్నారు.

# కృష్ణా బేసిన్ కలకల.. గోదావరి బేసిన్ విలవిల..!




హైదరాబాద్ : కర్ణాటక, మహారాష్ట్రలో కురుస్తున్న వర్షాలకు కృష్ణా, గోదావరిలో వరద ప్రవాహం పెరుగుతోంది. ముఖ్యంగా కృష్ణా బేసిన్ లోని ప్రాజెక్టుల్లోకి భారీగా వరద నీరు వస్తోంది.జూరాల ప్రాజెక్ట్‌కు భారీగా వరద వస్తోంది. జూరాల ప్రాజెక్ట్ 46 గేట్లను ఓపెన్ చేసి నీటిని దిగువకు విడుదల చేస్తున్నారు. 2,25,354 క్యూసెక్కుల నీటిని కిందికి విడుదల చేస్తున్నారు. విద్యుత్ ఉత్పత్తి కోసం 19,516 క్యూసెక్కులు, నెట్టెంపాడు లిఫ్ట్‌కు 1,500, భీమా-1కు 1,300, భీమా-2కి 750, సమాంతర కాల్వకు 300, లెఫ్ట్ కెనాల్‌కు 870, రైట్ కెనాల్‌కు 596 క్యూసెక్కుల నీటిని విడుదల చేశారు.జూరాల నీటి సామర్థ్యం 9.657 టీఎంసీలు కాగా ప్రస్తుతం 6.340 టీఎంసీల నీరు ఉంది.శ్రీశైలం ప్రాజెక్ట్‌లోకి భారీగా ప్రవాహం వస్తోంది. గురువారం 2,54,700 క్యూసెక్కుల భారీ వరద శ్రీశైలంకు చేరింది. తుంగభద్ర ప్రాజెక్ట్ నుంచి శ్రీశైలంలోకి వరద వస్తోంది. శ్రీశైలం రిజర్వాయర్ కెపాసిటీ 215.81 టీఎంసీలు కాగా ప్రస్తుతం 100 టీఎంసీల నీటి నిల్వ ఉంది. శ్రీశైలం నుంచి సాగర్‌కు 6,500 క్యూసెక్కులు వస్తున్నాయి. ఆల్మట్టి నుంచి 2.75 లక్షల క్యూసెక్కుల నీరు విడుదల అవుతుండగా, నారాయణపూర్ నుంచి 2,50,028 క్యూసెక్కుల నీరు కిందికి చేరుతోంది.ఆల్మట్టి, నారాయణపూర్ ప్రాజెక్ట్ నుంచి దిగువకు మూడు లక్షల క్యూసెక్కుల నీటిని విడుదల చేసే అవకాశాలు ఉన్నాయని అధికారులు చెబుతున్నారు. గోదావరి బేసిన్‌లో వరద ప్రవాహం నిలకడగా ఉంది. శ్రీరాంసాగర్‌కు 21,650 క్యూసెక్కుల వరద వస్తుండగా.. కడెం ప్రాజెక్టుకు 10,536 క్యూసెక్కులు, శ్రీపాద ఎల్లంపల్లికి 20,998 క్యూసెక్కుల ప్రవాహం వస్తోంది. మేడిగడ్డ నుంచి 7.71 లక్షల క్యూసెక్కులు, సమ్మక్కసాగర్? నుంచి 9.5 లక్షల క్యూసెక్కులు, సీతమ్మసాగర్ నుంచి 11.48 లక్షల క్యూసెక్కులు, భద్రాచలం నుంచి 10.11 లక్షల క్యూసెక్కుల నీటిని కిందికి వదలుతున్నారు.మేడిగడ్డ దిగువ నుంచి గోదావరిలో ప్రవాహం భారీగా ఉంది. కానీ.. పైన మాత్రం ప్రవాహం అంతంతమాత్రంగానే ఉంది. శ్రీరాంసాగర్ నిండాలంటే.. ఇంకా 70 టీఎంసీల వరద రావాలి. ఇటు మిడ్ మానేరు, లోయర్ మానేరుకు 45 టీఎంసీల నీరు కావాలి. మహారాష్ట్రతో పాటు నిజామాబాద్ జిల్లాల్లో భారీ వర్షాలు కురిస్తే గోదావరిలో వరద ప్రవాహం పెరిగే అవకాశం ఉంది.

# గుత్తి డీజిల్ షెడ్‌కు 250 రైలు ఇంజన్లు



గుత్తి : గుత్తి రైల్వే డీజిల్ షెడ్‌కు రైల్వే బోర్డు 250 డీజిల్ రైలు ఇంజన్లను కేటాయించింది.ఇండియన్ రైల్వేస్, వెబ్ టెక్ కంపెనీ సంయుక్త ఆధ్వర్యంలో నూతనంగా రైలు ఇంజన్లు రూపొందించాయి. వాటిలో రైల్వే బోర్డు అధికారులు గుత్తి డీజిల్ షెడ్‌కు 250 కేటాయించగా ప్రస్తుతం 130 డీజల్ రైలు ఇంజన్లు వచ్చాయి. రైల్వే గుంతకల్లు డిఆర్‌ఎం విజరు కుమార్ 69114 నంబర్ గల రైలు ఇంజన్‌ను గురువారం నాడు జండా ఊపి ప్రారంభించారు. ఈ సందర్భంగా డిఆర్‌ఎం విజరు కుమార్‌ను గుత్తి రైల్వే సీనియర్ డిఎంఇ ప్రమోద్ శాలువా, పూలమాలలతో సత్కరించారు. ఈ కార్యక్రమంలో రైల్వే గుంతకల్లు బ్రాంచి అధికారులు, వెబ్‌టెక్ సంస్థ ప్రతినిధులు సందీప్, రజినీష్, రైల్వే కార్మిక సంఘాల ప్రతినిధులు, సూపర్‌వైజర్లు పాల్గొన్నారు.

# 5 నిమిషాల్లో 22,450 కోట్లు సంపాదించి సరికొత్త రికార్డు సృష్టించిన రతన్ టాటా!



అమరావతి : రతన్ టాటా, టాటా గ్రూపుల సత్తా ఏంటో అందరికీ తెలిసిందే. గత కొద్ది రోజులుగా టాటా గ్రూప్‌లోని అతిపెద్ద కంపెనీ టాటా కన్సల్టెన్సీ సర్వీసెస్ షేర్లలో పెరుగుదల కనిపిస్తోంది.వారంలో చివరి ట్రేడింగ్ రోజు కంపెనీ కేవలం 5 నిమిషాల్లో 22,450 కోట్ల రూపాయలు ఆర్జించింది. కంపెనీ షేర్లు రికార్డు స్థాయికి చేరుకున్నాయి. విశేషమేమిటంటే బడ్జెట్ విడుదలైన రోజు నుంచి కంపెనీ షేర్లు 2 శాతానికి పైగా పెరగడంతోపాటు ఈ కాలంలో కంపెనీ రూ.34,500 కోట్లకు పైగా లాభాలను ఆర్జించడం విశేషం. స్టాక్ మార్కెట్‌లో %ఇజూ% ఎలాంటి గణాంకాలు కనిపిస్తున్నాయో కూడా తెలుసుకుందాం.

**రికార్డు స్థాయిలో కంపెనీ షేర్లు**

బీఎస్‌ఈ డేటా ప్రకారం దేశంలోనే అతిపెద్ద ఐటీ సర్వీస్ ప్రొవైడర్ కంపెనీ టాటా కన్సల్టెన్సీ సర్వీసెస్ షేర్లలో మంచి పెరుగుదల కనిపిస్తోంది. మార్కెట్ ప్రారంభమైన కేవలం 5 నిమిషాల్లోనే కంపెనీ షేర్లు రికార్డు స్థాయిలో 52 వారాలకు చేరుకున్నాయి. డేటా ప్రకారం, ఉదయం 9.20 గంటలకు కంపెనీ షేర్లు రికార్డు స్థాయి రూ.4,384.95కి చేరుకున్నాయి. గురువారంతో పోలిస్తే కంపెనీ షేర్లు 1.44 శాతం వరకు పెరిగాయి. విశేషమేమిటంటే బడ్జెట్ విడుదలైన రోజు నుంచి ఇప్పటి వరకు కంపెనీ షేర్లలో 2.22 శాతం పెరుగుదల కనిపించింది. జూలై 22న కంపెనీ షేర్లు రూ.4,289.61 వద్ద ఉన్నాయి. ఆ తర్వాత కంపెనీ షేర్లు రూ.95.34 పెరిగి 52 వారాల గరిష్ఠ స్థాయికి చేరుకున్నాయి.

**ఇప్పుడు ఎన్ని షేర్లు కనిపిస్తున్నాయి?**

స్టాక్ మార్కెట్ ప్రారంభమైన అరగంట తర్వాత, కంపెనీ షేర్లలో సుమారు 1 శాతం పెరుగుదల కనిపించింది. రూ. 42.65 పెరిగి రూ.4,365.55కి చేరుకుంది. అయితే, ఒక రోజు ముందు కంపెనీ షేర్లు రూ.4,322.90 వద్ద ముగిశాయి. శుక్రవారం స్వల్ప పెరుగుదలతో రూ.4,331.05 వద్ద ప్రారంభమైంది. అయితే, కంపెనీ నవంబర్ 1, 2023న 52 వారాల దిగువ స్థాయిని చేసింది. అప్పుడు కంపెనీ షేర్లు రూ.3,313కి చేరాయి. అప్పటి నుండి, అంటే సుమారు 9 నెలల్లో కంపెనీ షేర్లు రూ. 1,071.95 అంటే 32.35 శాతం పెరిగాయి. నిపుణుల అభిప్రాయం ప్రకారం, కంపెనీ త్వరలో రూ. 4500 స్థాయిని అధిగమించవచ్చు.

**5 నిమిషాల్లో రూ.22,450 కోట్లు రాబట్టింది:** విశేషమేమిటంటే.. కేవలం 5 నిమిషాల్లోనే కంపెనీ షేర్లు రికార్డు స్థాయికి చేరాయి. టీసీఎస్ వాల్యుయేషన్‌లో భారీ పెరుగుదల కనిపించింది. డేటా ప్రకారం, కంపెనీ మార్కెట్ క్యాప్ ఒక రోజు ముందు రూ. 15,64,063.05 కోట్ల వద్ద కనిపించింది. ఇది నేడు 52 వారాల గరిష్ట స్థాయికి చేరుకున్న తర్వాత రూ.15,86,513.28 కోట్లకు తగ్గింది. అంటే దేఖాన్ కంపెనీ వాల్యుయేషన్‌లో రూ.22,450.23 కోట్ల పెరుగుదల కనిపించింది. జూలై 22న కంపెనీ వాల్యుయేషన్ రూ.15,52,018.43 కోట్లు కాగా, ఇప్పటి వరకు రూ.34,494.85 కోట్లు పెరిగింది.

# ఆపరేషన్ పెద్దిరెడ్డి, జాతరను తలపించిన పెద్దిరెడ్డి అనుచరుల బాధితులు, సిసోదియా



అమరావతి : మదనపల్లె సబ్ కలెక్టర్ కార్యాలయంలో జరిగిన అగ్నిప్రమాదం దెబ్బకు మాజీ మంత్రి, వైసీపీ ఎమ్మెల్యే పెద్దిరెడ్డి రామచంద్రా రెడ్డి వర్గీయులు సాగించిన అరాచకాలు ఒక్కొక్కటి బయటకు వస్తున్నాయి పుంగనూరు వైసీపీ ఎమ్మెల్యే పెద్దిరెడ్డి రామచంద్రా రెడ్డి బాదితులు ఏ పదిమందో వచ్చి ఫిర్యాదులు చేస్తారని అనుకుంటే జాతరకు వచ్చినట్లు జనాలు వస్తున్నారని ఆంధ్రప్రదేశ్ రెవెన్యూ శాఖ ప్రత్యేక కార్యదర్శి ఆర్ పీ సిసోదియా ఆశ్చర్యం వ్యక్తం చేశారు.అన్నమయ్య జిల్లాలోని మదనపల్లెలోని సబ్ కలెక్టర్ కార్యాలయంలో ఆదివారం రాత్రి 11.24 గంటల సమయంలో అగ్నిప్రమాదం జరిగింది. సబ్ కలెక్టర్ ఆఫీసులోని ఫైళ్లకు కావాలనే నిప్పంటించారని, ఇందులో పెద్దిరెడ్డి అనుచరుల హస్తం ఉందని టీడీపీ నాయకులతో పాటు స్థానికులు పెద్ద ఎత్తున ఆరోపణలు చేశారు. మదనపల్లె సబ్ కలెక్టర్ కార్యాలయం అగ్నిప్రమాదం ఘటనపై ఉన్నతస్థాయి విచారణ కమిటీని ఏర్పాటు చేస్తామని ఆ రోజే సీఎం చంద్రబాబు నాయుడు ప్రకటించారు.ఆంధ్రప్రదేశ్ డీజీపీ, సీఐడీ చీఫ్, అగ్నిమాపక శాఖ చీఫ్, రెవెన్యూ శాఖ ప్రత్యేక కార్యదర్శి సిసోదియా, ఫోరెన్సిక్ నిపుణులు, అన్నమయ్య, చిత్తూరు, తిరుపతి జిల్లా కలెక్టర్లు మదనపల్లె సబ్ కలెక్టర్ కార్యాలయం చేరుకుని ఇప్పటికే వివరాలు సేకరించారు. ఇదే సమయంలో పెద్దిరెడ్డి రామచంద్రా రెడ్డి, ఆయన వర్గం భూ బాదితులు ఎవరైనా ఉంటే మదనపల్లె సబ్ కలెక్టర్ కార్యాలయానికి వచ్చి ఫిర్యాదులు చెయ్యాలని, మేము న్యాయం చేస్తామని రెవెన్యూ శాఖ ప్రత్యేక కార్యదర్శి సిసోదియా ప్రజలకు మనవి చేశారు.విషయం తెలుతుసుకున్న వందలాది మంది బాధితులు మదనపల్లె సబ్ కలెక్టర్ కార్యాలయానికి చేరుకుని సీసోదియాకు వినతిపత్రాలు సమర్పించి మాకు న్యాయం చెయ్యాలని మనవి చేశారు తిరుమతిలో ఎస్ఐగా పని చేసి రిటైడ్ అయిన చౌలేశ్వరయ్య పెద్దిరెడ్డి కుటుంబ సభ్యుల మీద రెవెన్యూ శాఖ ప్రత్యేక కార్యదర్శి సిసోదియాకు ఫిర్యాదు చెయ్యడం కలకలం రేపుతోంది. రిటైడ్ ఎస్ఐ చౌలేశ్వరయ్య ఏకంగా పెద్దిరెడ్డి ఫ్యామిలీ మీద ఫిర్యాదు చెయ్యడంతో సిసోదియా ఆశ్చర్యం వ్యక్తం చేశారు.చిత్తూరు జిల్లాలోని పెద్దిరెడ్డి అడ్డా సదుంలోని సర్వే నెంబర్ 495/3లో 1.69 ఎకరాలు, సర్వే నెంబర్ 495/2 ఉన్న 1.82 ఎకరాలు భూమిని పెద్దిరెడ్డి చిన్నాన కుమారుడు పెద్దిరెడ్డి వేణుగోపాల్ రెడ్డి కబ్జా చేశారని, తన సోదరుడు చెన్నకేశవులుకు చెందిన 4.50 ఎకరాల భూమిని కూడా వీళ్లే కబ్జా చేశారని, పెద్దిరెడ్డి ఫ్యామిలీకి ఎదురు తిరిగితే చంపేస్తారనే భయంతో ఇంతకాలం తాము మౌనంగా ఉన్నామని రిటైడ్ ఎస్ చౌలేశ్వరయ్య బోరున విలపించడంతో రెవెన్యూ శాఖ ప్రత్యేక కార్యదర్శి సిసోదియా కూడా ఆశ్చర్యం వ్యక్తం చేశారని తెలిసింది.తన పిలుపు మేరకు పెద్దిరెడ్డి, ఆయన అనుచరుల బాదితులు పదుల సంఖ్యలో వస్తారని తాను అనుకున్నానని, అయితే వందల సంఖ్యలో ఇంత మంది బాదితురాలు జాతరకు వచ్చినట్లు రావడంతో తాను కూడా షాక్ అయ్యానని, పెద్దిరెడ్డి కుటుంబంతో పాటు ఆయన వర్గీయులు మదనపల్లె, పుంగనూరు, తంబళ్లపల్లె నియోజక వర్గాల్లో అనేక చోట్ల కబ్జాలు చేశారని ఫిర్యాదులు వచ్చాయని, ఇది వ్యవస్థను తప్పుదోవ పట్టించే అంశం అని, ప్రభుత్వంతో చర్చించి బాధితులకు న్యాయం చేస్తామని రెవెన్యూ శాఖ ప్రత్యేక కార్యదర్శి సిసోదియా అన్నారు.పెద్దిరెడ్డి బాధితులు ఇంకా చాలా మంది ఉన్నారని, భయంతో చాలా మంది బయటకు రావడం లేదని కొందరు అధికారులు అంటున్నారు. మొత్తం మీద ఉమ్మడి చిత్తూరు జిల్లాలో ఇంకా చాలా మంది పెద్దిరెడ్డి వర్గీయుల బాదితులు ఉన్నారని ఆరోపణలు ఉన్నాయి.

# షిర్డీ టూ కాకినాడ రైలులో భారీ చోరీ.. ప్రయాణికుల ఆందోళన



బీదర్: షిర్డీ టూ కాకినాడ పోర్టు ఎక్స్‌ప్రెస్ రైలులో దొంగలు రెచ్చిపోయారు. రైలులో ప్రయాణీకులు నిద్రిస్తున్న సమయాన్ని ఆసరాగా చేసుకుని మూడు బోగీల్లో బంగారం, నగదు, లగేజీని దొంగలించారు.దీంతో, బీదర్ వద్ద రైలును నిలిపివేసి ప్రయాణీకులు ఆందోళనకు దిగారు.వివరాల ప్రకారం.. సాయినగర్ షిర్డీ టూ కాకినాడ పోర్టు ఎక్స్‌ప్రెస్ రైలులో భారీ దోపిడీ జరిగింది. మహారాష్ట్రలోని వర్లీ సమీపంలో రైలులో ఎక్కిన దొంగలు దోపిడీకి పాల్పడ్డారు. ప్రయాణీకులు నిద్రిస్తున్న సమయంలో వారివద్ద నుంచి బంగారం, నగదు, లగేజీని దొంగలించారు. ఈ క్రమంలో దోపిడీని గుర్తించిన ప్రయాణికులు ఆందోళనకు గురయ్యారు.

రాయల్ జర్నలిజం ద్విభాషా దినపత్రిక ROYAL JOURNALISM

# Indians Paying Taxes Like England, Yet Receiving Somalia-Like Facilities: Raghav Chadha

